
19వ వసంతంలోకి..

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

సోమవారం 29 డిసెంబరు 2025 పేజీలు 8




జిల్లాలోని పశ్చిమప్రాంత ప్రజల దశాబ్దాల కల తీరబోతోంది. మార్కాపురం జిల్లా కావాలనే గత 55ఏళ్లుగా ఉన్న డిమాండ్ ఇప్పుడు కూటమి ప్రభుత్వం హయాంలో సాకారం కాబోతోంది. కొత్త జిల్లాలు, పునర్విభజన..కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు తదితర అంశాల పై మంత్రివర్గం మార్పు చేసిన ప్రతిపాదనలతో ఈ నెల 29న జరిగే మంత్రివర్గ భేటీలో నివేదిక ఇవ్వనుంది. దీని ఆధారంగా తుది నోటిఫికేషన్ జారీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. గత నెల 27వ తేదీన జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. శనివారంతో ఆ గడువుముగిసింది. ప్రాథమిక నోటిఫికేషన్ అనంతరం వ్యక్తమైన అభ్యంతరాలపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చర్చించారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకోనుంది. నిన్న మొన్నటి వరకు కురిచేడు, దొనకొండ మండలాలను ప్రకాశం జిల్లాలోనే కొనసాగించడంతో పాటు, పొదిలి మండలాన్ని మార్కాపురం జిల్లాలో కలుపనున్నారు. దీనికి సంబంధించి మార్పులు, చేర్పులు చేసి ఈ నెల 31వ తేదీన ప్రభుత్వం తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది.

# నెరవేరుతున్న.. దశాబ్దాల కల..!

- -జనవరి1 నుంచి మార్కాపురం జిల్లా పాలన
- - ఇచ్చిన మాట నిలబెట్టుకోనున్న కూటమి ప్రభుత్వం
- - ప్రకాశంలోనే దొనకొండ, కురిచేడు మండలాలు
- - మార్కాపురం జిల్లాలోకి పొదిలి మండలం
- - నేడు కేబినెట్‌లో తుది నిర్ణయం
- -ఈ నెల 31న ప్రభుత్వం తుది నోటిఫికేషన్ జారీ

సూర్యప్రతినిధి, ఒంగోలు

మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. కొత్త సంవత్సరం నుంచి పాలనను అందుబాటులోకి తెచ్చేందుకు కసరత్తు చేస్తోంది. ఇప్పటికే కొత్త జిల్లాల ఏర్పాటు పై అందుకు సంబంధించిన పనులు చకచకా జరుగుతున్నాయి. కొత్త జిల్లాలు, పునర్విభజన..కొత్త రెవెన్యూ డివిజన్ల ఏర్పాటు తదితర అంశాల పై మంత్రి వర్గం మార్పు చేసిన ప్రతి పాదనలతో ఈ నెల 29న జరిగే మంత్రివర్గ భేటీలో నివేదిక ఇవ్వనుంది. దీని ఆధారంగా తుది నోటిఫికేషన్ జారీ చేసేందుకు కసరత్తు జరుగుతోంది. గత నెల 27వ తేదీన జిల్లాల పునర్విభజనపై ప్రాథమిక నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై నెల రోజుల పాటు అభ్యంతారాలను స్వీకరించింది. శనివారంతో గడువు ముగిసింది. మార్పులు, చేర్పుల తర్వాత ఈ నెల 31వ తేదీన ప్రభుత్వం తుది నోటిఫికేషన్ ఇవ్వనుంది. అయితే మార్కాపురం జిల్లాకు సంబంధించి మూడు మండలాలను ఏ జిల్లాలో ఉంచాలనే అంశంపై ఉన్నతస్థాయిలో సమీక్ష ప్రారంభమైంది. దర్శి నియోజకవర్గంలోని

మిగతా 6లో







- - అధికార పార్టీలో పదవుల పందేరం
- -టీడీపీ అధ్యక్షుడిగా ఎమ్మెల్యే ఉగ్ర
- - నామినేటెడ్ పదవులతో నేతల్లో హుషారు

5లో..

# పొలిటికల్ జోష్!

కాలం గిర్రున తిరిగింది. 2025 మరో రెండ్ రోజుల్లో కాలగర్భంలో కలవబోతోంది. ఈ నేపథ్యంలో జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో అనేక కీలక పరిణామా లకు వేదికైంది. కూటమి ప్రభుత్వం 18 నెలల పాలనలో, నాలుగోసారి ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నారా చంద్రబాబు నాయుడుకు 2025 సంవత్సరం రాజకీయంగా, పరిపాలన పరంగా అత్యంత కీలకంగా మారిందని చెప్పాలి. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు, పరిపాలనా అవ్యవస్థ, అధికారుల బదిలీలు వంటి అంశాలు ఆయన ముందు పెద్ద సవాళ్లుగా నిలిచాయి. ఆ దశలో ప్రభుత్వం పూర్తిగా గాడిలో పడేందుకు కొంత సమయం పట్టినప్పటికీ, రాజకీయ పక్షాల్లో 2025 సంవత్సరం సరికొత్త జోష్ నింపింది. ఇక జిల్లా విషయానికి వస్తే.. మార్కాపురం కొత్త జిల్లాగా ఆవిర్భావం కాబోతుం డడం... ప్రభుత్వానికి పెద్ద అచీవ్ మెంట్ అని చెప్పాలి. ఈ ఏడాది పొలిటికల్ జ్ఞాపకాలను ఓ సారి గుర్తు చేసుకుందాం..






# ప్రకాశం భవనంలో 'మీకోసం'లో 'రెవెన్యూ క్లినిక్'

రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

నిర్ణీత గడువులో ప్రజల అర్జీలు పరిష్కారించేలా ప్రత్యేక చర్యలు

జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు

వివరాలు 8 లో



8 లో...

## క్రీడలతోనే యువతకు భవిష్యత్తు: ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



6 లో...

## లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించే నైపుణ్యం పొందాలి:ఎస్పీ

సూర్య
www.suryaa.com

PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# బాల్య వివాహ ముక్తభారత్‌పై అవగాహన




కొమరోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కొమరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో బాల్య వివాహముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంతకుమారి అధ్యక్షత వహించారు. అనంతరం కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీడీవో ఎస్.సత్యం, ఎస్సై జె.నాగ రాజులు పాల్గొన్నారు. ప్రభుత్వం బాల్య వివాహ ముక్త భారత్ అనే కార్యక్రమంతో చిన్నారి బాలికలను సరైన వయసు రాకుండానే పెళ్లిళ్లు చేసి బలి చేస్తున్న పరిస్థితి నుంచి విముక్తి కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని దీని ద్వారానైనా బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రభుత్వ చేయమని వారు తెలియజేశారు. బాల్య వివాహ రహిత ఆంధ్ర ప్రదేశ్ వంద రోజుల కార్యక్రమంలో భాగంగా కొమరోలు హై స్కూల్ నందు8 9 10 తరగతి తరగతుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలు మైనర్ వివాహాలు జరుగుతుంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు, టోల్ ఫ్రీ నెంబర్స్ బాల్య వివాహ నిరోధక చట్టం 2006 గురించి సమగ్ర అవగాహన బాల్య వివాహం జరిపినట్లైతే రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయలు జరిమానా, పెళ్లికి హాజరైన ప్రతి వ్యక్తికి, జరిపిన పురోహితునికి పందిద్దు వేసిన వారికి ప్రతి ఒక్కరి పైఈ చట్టం కింద కేసు నమోదు చేయబడుతుంది ఈ కార్యక్రమంలో ఎంఈఓ వెంకటేశ్వర్లు,హెడ్మాస్టర్ శివ నాగేశ్వర రావు, పాఠశాల సిబ్బంది, మహిళా పోలీసులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.




## ఉచిత షుగరు వైద్య శిబిరానికి విశేష స్పందన

చీరాల రూరల్, మేజర్‌న్యూస్:వాడరేవు శ్రీశ్రీశ్రీ రామానంద సరస్వతి స్వామి వారి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆశ్రమ ఆవరణలో షుగరు వ్యాధి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి వేకువ జామున వచ్చిన 1237 మందికి వైద్య పరీక్షలు చేశారు. వారికి నెలకుపరి సరిపడే మందులు ఉచితంగా పంపిణీ చేసారు. హాజరైనవారికి అల్పాహారం, తాగునీటి వసతులు మరియు ఇతర సహాయక ఏర్పాట్లు కల్పించారు.వైద్యులు షుగరు నియంత్రణకు ఆహారపు అలవాట్లు, వ్యాయామం, నడక, మానసిక ఆందోళన తగ్గించడం వంటి జీవితశైలి మార్పులు పాటించాలని సూచించారు. వైద్య పరీక్షల్లో డాక్టర్లు ఎం. రాజరాజేశ్వరి, డా. కమలా రాజేశ్వరి, డా. లలిత్ ప్రకాష్, డా. పేట శ్రీకాంత్, డా. ప్రకాష్ పాల్గొన్నారు.ట్రస్ట్ ప్రతినిధులు మరియు విద్యార్థులు, ఉపాధ్యాయులు రోగులకు సహాయం అందించారు.

## అమ్మవారికి విలువైన కంచు గంట విరాళం




వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం రావూరిపేటలో వెలసి ఉన్న శ్రీ శ్రీ కనక నాగారప్పమ్మ దేవస్థానంలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. సాబినేని పుష్పావతి (జ్ఞాపకార్థం) భర్త సుబ్బారావు, కుమారుడు సాబినేని లలిత బాబు, ఆయన ధర్మపత్ని పద్మావతి కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ఆలయానికి విలువైన కంచు గంటను విరాళంగా అందజేశారు. సుమారు 6 కేజీలు 500 గ్రాముల బరువుతో ఉన్న ఈ కంచు గంట విలువ సుమారు రూ.20,000గా ఉంటుందని తెలిపారు. విరాళాన్ని ఆలయ కమిటీ చైర్మన్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ చైర్మన్ వలేటి ఆంజనేయులు, కార్యనిర్వహణాధికారి పోతిని శ్రీనివాస్, ధర్మకర్తల మండలి సభ్యులు గుత్తి వీరప్రసాద్‌తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధికి తోడ్పడిన దాత కుటుంబాన్ని ఆలయ అధికారులు అభినందించారు.



## ఫారుక్ షుబ్లిని సత్కరించిన ముస్లిం సోదరులు

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ గా నియమితులైన మొహమ్మద్ ఫారుక్ షుబ్లి ని విజయవాడలోని ఎంహెచ్పిఎస్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో భట్టిప్రోలు ఎంహెచ్పిఎస్ కమిటీ సభ్యులు కలిసి సన్మానించడం జరిగింది.అలాగే భట్టిప్రోలు లో ఉన్న షాదీ ఖానా నిర్మాణ పనులు గురించి మరియు ఫండ్ గురించి మసీదు ముత్తవల్లి మాట్లాడటం జరిగింది. కార్యక్రమంలో సభ్యులు ఇస్మాయిల్,కరిముల్లా, జబీ, హసన్ బెగ్,జఫ్రూలాఖాన్,ఇర్ఫాన్ బేగ్,రుస్తుం వలి మరియు ఇతరులు పాల్గొన్నారు.



## ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులుకి శుభాకాంక్షలు

కొండెపి, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులుగా నియమితులైన కొండెపి మండలం వెన్నూరు గ్రామానికి చెందిన గొర్రెపాటి రామయ్య చౌదరిని ఆదివారం కొండెపి మండలం పెరిదేపి గ్రామంలోనికి చెందిన టిడిపి నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామయ్య దుశ్శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎయంసి వైస్ ప్రెసిడెంట్ మారుబోరి వెంకటేశ్వర్లు మండల యస్సి సెల్ అధ్యక్షులు కాలె మల్లిఖార్జున రావు, గ్రామ సర్పంచ్ గంటేనపల్లి మాచర్ల, సీనియర్ నాయకులు రావి పాటి వెంకట్రామయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ చెన్నారెడ్డి వెంకటేశ్వర్లు, సొసైటీ బ్యాంకు మేనేజర్ నల్లపు మాల్యాద్రి పాల్గొన్నారు.

## ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహణ



పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పర్చూరు సెంట్రల్ ఆధ్వర్యంలోపర్చూరు లో ఆదివారం అపోలో స్పెక్ట్రా చీరాల హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని డాక్టర్ డి. రవి కిరణ్, డాక్టర్ డి. నిరుపమ సారథ్యంలో ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం విజయవంతంగా నిర్వహించారు.డాక్టర్ రవి కిరణ్ మాట్లాడుతూ, ఇప్పటికే హాస్పిటల్‌లో సెంట్రల్ మెడికల్ రికార్డ్ ఫెసిలిటీ సీఎంఆర్ఎఫ్ ఉన్నదని, త్వరలో హెచ్ఎస్ మరియు ఆరోగ్యశ్రీ వంటి సేవలు కూడా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ప్రజలకు సమీపంలో అన్ని సౌకర్యాలతో కూడిన హాస్పిటల్‌ను అభివృద్ధి చేసినట్లు ఆయన తెలిపారు.హాస్పిటల్ యూనిట్ హెడ్ గోవర్ధన్ రెడ్డి, అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ ద్వారా అందిస్తున్న సేవల వివరాలు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ ప్రారంభించారు. కొల్లా సాకేత్ ఫౌండేషన్ ద్వారా శ్రీనివాస రావు–లక్ష్మి దంపతులు (USA) ఆర్థిక సహకారం అందించారు. కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానందరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ నాగభైరు శ్రీనివాసరావు, ఇతర సభ్యులు,హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ క్యాంప్‌లో 248 మంది పేషెంట్లకు వైద్యప రీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.



## ఉత్తమ సేవకుడు గాయం తిరుపతిరెడ్డి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని హాజీపురం గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మాజీ మండల పార్టీ అధ్యక్షులు క్లస్టర్ ఇంచార్జ్ గాయం తిరుపతిరెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించినప్పటి నుండి తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ పార్టీకి ఎనలేని సేవ చేసి నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు కనిగిరి అమరావతి గ్రౌండ్ నందు ప్రకాశం జిల్లా అధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందుకోవడం జరి గింది. ఈ సందర్భంగా జెటిఆర్‌ని ఎమ్మెల్యే ఉగ్ర అభినందించారు.

## అన్నం పరబ్రహ్మ స్వరూపం



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని జె.పుల్లలచెరువుపై భాగంలో ఉన్న నల్లమల అటవీ ప్రాంతంలో స్వయంభుగా వెలసిన శ్రీ శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామివారి దర్శన భాగ్యం ఆ వైభోగం అంతా ఇంతా కాదు ప్రతి శనివారం వేలాదిగా భక్తులు తరలివచ్చి దర్శనం చేసుకుని వేదపండితులు అర్చకుల చేత వేద ఆశీర్వాదం పొందడం జరుగుతుంది. తీర్థ ప్రసాదాలు భక్తులకు అందిస్తారు. వారానికి ఒక్కరోజు తెరిచే రంగస్వామి కోసం వేయి కళ్ళతో ఎప్పుడు శనివారం వస్తుందని ఎదురు చూస్తూ ఉంటారు భక్తులు. వేరువేరు జిల్లాలు వేరువేరు రాష్ట్రాల నుండి రంగస్వామి భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. ఈ సందర్భంగా వేమారెడ్డి అన్న సత్రంలో పగిడి సుధాకర్ రెడ్డి ఎన్నోకష్ట నష్టాలకు ఒనర్చి కుటుంబాన్ని వ్యవసాయం చూసుకుంటూనే పాల్గొనే భక్తులకు గత 15 సంవత్సరాల నుండి ప్రతి శనివారం రుచికరమైన భోజనం ఆయన కష్టం కొంత దాతలసహకారంతో ఏర్పాటు చేస్తూ ఉంటారు. దాతలకు అనంతమైన శతకోటి ధన్యవాదాలు నిరంతరం తెలియజేస్తూ ఉంటాను అని పగిడి సుధాకర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియన్ నారాయణరెడ్డి, సంఘసేవకులు స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు ఎర్రగొండపాలెం నారాయణరెడ్డి, పగిడి రంగస్వామిరెడ్డి వేలాదిమంది రంగస్వామి భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ అమ్మవారికి విశేషలంకరణ




దర్శి, మేజర్‌న్యూస్: శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేష అలంకరణ చేశారు. శ్రీ నిదానం పాటి శ్రీ లక్ష్మీ అమ్మ వారికి భక్తులు వివిధ రకాల పూలతో శోభాయ మానంగా అలంకరించారు. గర్భగు డితో పాటు దేవాలయాన్ని పూలమాలలతో అలంకరించారు. దర్శికి చెందిన అమ్మవారు భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతి ఆదివారం వివిధ రకాల పూలతో దేవాలయాన్ని అలంకరింప చేస్తుంటాడు. ఇటీవల జరిగిన అమ్మవారి అన్నదాన కార్యక్రమానికి భారీ విరాళాన్ని హరీష్ అందజేశారు. అదే విధంగా అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చడానికి 75 వేల రూపాయల వ్యయంతో దేవాలయంలో వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. హరీష్‌ను ఆలయ సిబ్బందితోపాటు భక్తులు అభినందించారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలం కేంద్రంలోని శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వైద్యులు కాశి రావు ఆధ్వర్యంలో నరసరావు పేట శ్రేయ హాస్పిటల్, ఐవిఎఫ్ వారు ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ మేరకు హాస్పిటల్ నందు మహిళలకు ఉచితంగా 150 మందికి ఓపీ, స్కానింగ్‌లు, పురుషులకు వీర్యకణాల పరీక్షల నిర్వహించారు. ఈ మేరకు శ్రేయ హాస్పిటల్ వైద్యులు వసంత మాట్లాడుతూ మహిళలకు సంతానలేమి సమస్యలు ఈ ప్రాంతం, గ్రామీణ ప్రాంతాల్లో చాలా ఉన్నాయని మా శ్రేయ హాస్పిటల్, ఐవిఎఫ్ హాస్పిటల్ నుండి ఈ ప్రాంతంలో మరెన్నో సేవలు చేస్తామని అలాగే రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి ప్రోత్సాహంతో ఇంకా ఇలాంటి వైద్య శిబిరలు నిర్వహిస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రేయ హాస్పిటల్, ఐవిఎఫ్ వైద్య బృందం పాల్గొన్నారు. శ్రీ రంగ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు ఉచిత వైద్య శిబిరం నిర్వహణకు హాజరైన నరసరావుపేట శ్రేయ హాస్పిటల్స్ సెంటర్ డాక్టర్ ఎం.వసంత కిరణ్ని దోర్నాల మండల వైసీపీ కన్వీనర్ ఘంటా వెంకట రమణారెడ్డి దంపతులు .



## సుప్రీం కోర్టు జనరల్‌ను సన్మానం

బల్లికురవ, మేజర్‌న్యూస్: ఆదివారం విజయవాడ సుప్రీం కోర్టు అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులైన మాజీ రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రని విజయవాడలోని వారి స్వగృహంలో రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి అర్వపల్లి అంజనేయులు కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రకాశం జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సురేష్, నాగరాజు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్‌తో పేదల ముఖంలో చిరునవ్వు: ఎమ్మెల్యే ఏలూరి



మార్టూరు, మేజర్‌న్యూస్: పేదల కష్టాలను అర్థం చేసుకుంటూ, అవసర సమయంలో అండగా నిలిచే ప్రభుత్వం ఉందని మరోసారి నిరూపితమైందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే ఏలూరి క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సియం ఆర్ ఎఫ్) ద్వారా నియోజకవర్గంలోని 67 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.36,85,956/- విలువైన చెక్కులను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరి ప్రతి లబ్ధిదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి ఆరోగ్య పరిస్థితులు, కుటుంబ పరిస్థితులు తెలుసుకున్నారు. చికిత్స ఖర్చుల భారం వల్ల ఇబ్బంది పడుతున్న పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

**ప్రభుత్వం పేదల పక్షం... ఎమ్మెల్యే ఏలూరి**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్థికంగా వెనుకబడిన వారు వైద్య ఖర్చులతో ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రభుత్వం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఈ సహాయం చేరేలా కృషి చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యం అని తెలిపారు.

**ఆప్యాయతతో చెక్కుల అందజేత....**

చెక్కులు అందజేసే సమయంలో లబ్ధిదారులతో సన్నిహితంగా మాట్లాడిన ఎమ్మెల్యే, వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఎదురైతే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎమ్మెల్యే యొక్క ఆప్యాయతకు లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



## ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చీరాల, మేజర్‌న్యూస్: రాజమండ్రిలో గోకుల్ రియల్ ఎస్టేట్ కు చెందిన కుమార్ ఫ్యామిలీ రెస్టారెంట్ ఆదివారం ప్రారంభమైంది. ప్రారంభోత్సవాన్ని చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య నేతృత్వంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాలకొండయ్య రెస్టారెంట్ ప్రారంభం స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు, మరియు స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుండి వచ్చే యాత్రికుల కు రుచికరమైన భోజనం అందించే అవకాశంకల్పిస్తుందని అన్నారు.రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో వివిధ స్థానిక నాయకులు, గోకుల్ రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, ఆతిథ్యులు పాల్గొన్నారు.



## కోలాటం టీంను పరిశీలించిన మాజీ జడ్పీ ఛైర్మన్ ఈదర హరిబాబు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శంకరాపురం గ్రామంలో గల కోలాట టీంను జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఈదర హరిబాబు పరిశీలించారు. జనవరి 18 నుండి ఒంగోలులో ఎన్టీఆర్ కళాపరిషత్ పోటీలు జరగనున్నాయి. అందులో భాగంగా కోలాటం టీం ఎంపికకు ఆదివారం శంకరాపురం వచ్చి టీం పరిశీలించారు. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర కోలాటం టీం సభ్యులతో మాట్లాడారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రదర్శిస్తున్న కోలాటంను ఆయన పరిశీలించారు. శంకరాపురం లక్ష్మీ వెంకటేశ్వర కోలాటం టీంను ఎంపిక చేసినట్లు హరిబాబు తెలిపారు. అనంతరం కోలాటం మాస్టర్లు జాష్టి లక్ష్మి వెంకటేశ్వర్లుతో మాట్లాడారు. స్థానిక టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఎంపిపి, వైస్ ఎంపిపి వైసిపిని వీడి టీడీపీలో చేరిక






కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్‌లో వెలిగండ్ల మండలం ఎంపీపీ రామన మహాలక్ష్మి, వైస్ ఎంపీపీ ఎర్రబోయిన భారతి, వైసీపీ సీనియర్ నాయకుడు నాగూర్ యాదవ్ ,మాజీ జడ్పీటీసీ రామన తిరుపతిరెడ్డి, కోటలపల్లి సర్పంచ్ భాస్కర్ రెడ్డి తో పాటు 160 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. టిడిపిలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో వలసలు నివారించి నిరుద్యోగ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలిగండ్ల మండల టీడీపీ అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, ముత్తిరెడ్డి వెంకటరెడ్డి, పల్లాల నారపురెడ్డి, దొడ్డా సుబ్బారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.





## రామరాజ్ కాటన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలోని శ్రీ పోలేరమ్మ అమ్మవారి దేవాలయం ఎదురు నూతనంగా ఏర్పాటు చేసిన రామరాజ్ కాటన్ షాపును ఆదివారం ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రామ్ రాజ్ కాటన్ షాపు బాపట్ల పట్టణానికి రావటం చాలా ఆనందదాయకమని దీనిని ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు మరియు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఎస్పీని సన్మానించిన కిరాణా అసెసియేషన్ ఫ్యాన్సీ నాయకులు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని దోర్నాల ఎస్ఐను సన్మానించిన కిరాణా ఫ్యాన్సీ అసోసియేషన్ దోర్నాల ప్రెసిడెంట్ యక్కలి యోగి నారాయణ, సెక్రెటరీ మొగిలి గుప్తా, మొగిలి లక్ష్మీనారాయణ, రావి క్రింది సుబ్బారావు, నాగేళ్ల వెంకటేశ్వర్లు (వెంకీ), యక్కలి వాసు పాల్గొన్నారు.



## పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు

కనిగిరి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్ లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో చేసిన కృషిని గుర్తించి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రసంసిస్తూ పంపిన ప్రశంసా పత్రం మెమెంటోలను ఎమ్మెల్యే చేతుల మీదుగా టీడీపీ నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, టిడిపి సీనియర్ నాయకులు గాయం తిరుపతిరెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, నీలిశెట్టి అంజినాయుడు, తుమ్మా ఆంజనేయరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా వంగవీటి మోహనరంగా వర్ధంతి వేడుకలు



రాచర్ల, మేజర్‌న్యూస్: మండలంలోని అన్నంపల్లె గ్రామం జంక్షన్‌లో స్వర్గీయ వంగవీటి మోహనరంగా 37వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాచర్ల జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పుట్ట బాలకృష్ణ, గిద్దలూరు జనసేన పార్టీ నాయకులు పగడాల కిశోర్, ఎలాం పుల్లారావు, ఉల్లి ప్రభాకర్, దండు రంగనాయకులు, పసుపులేటి బాలయ్య, బొల్లెం రంగనాయకులు , ఉదయగిరి తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో రంగా ఆశయ సాధన కోసం పని చేస్తాం అని రాబోయే రోజుల్లో రంగా కలగన్న పేద బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారం సాధించాలని కోరుకుంటున్నారు.

## రెండు బైకులు ఢీ

### ఒకరు మృతి, ఒకరికి తీవ్రగాయాలు





పెద్ద దోర్నాల, మేజర్ న్యూస్: నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం, ఆత్మకూరు గ్రామానికి చెందిన వి.వెంకట రంగారెడ్డి, ఎర్రగూడూరు గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డిలు మోటర్ బైక్ పై శ్రీశైలం వెళ్తుండగా దోర్నాల పెద్ద మూల మలుపు వద్ద శ్రీశైలం నుండి వస్తున్న బైకు, దోర్నాల వైపు నుండి శ్రీశైలం వెళ్తున్న బైకు రెండు ఢీకొనడంతో వి.వెంకట రంగారెడ్డికి, నాగేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో దోర్నాల ప్రభుత్వ వైశాలకు తరలించగా వెంకట రంగారెడ్డికి నాగేశ్వర్ రెడ్డికి వైద్యాధికారులు వైద్య పరీక్షలు నిర్వహించి వి.వెంకట రంగారెడ్డిని, నాగేశ్వర్ రెడ్డిని కర్నూలు ప్రభుత్వ వైద్యశాలకు తరలిస్తుండగా మార్గమధ్యంలో వి.వెంకట రంగారెడ్డి మృతి చెందారు. దోర్నాల పోలీసులు కేసు నమోదు చేశారు.

## అనుమాదస్పద స్థితిలో అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి





పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం మండలంలోని మాచర్ల మార్కాపురం జాతీయ రహదారి పక్కన ఉన్న శేషాద్రి మిల్క్ డైరీ వద్ద ఆదివారం ఉదయం విషాద ఘటన వెలుగు చూసింది. ప్రమాద వశాత్తు కాలువలో పడిపోయిన యువకుడు మృతదేహం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్కాపురం మండలం అక్కచేరువు తండాకు చెందిన మేఘావత్ శివ నాయక్ (30) పుల్లల చెరువు మండల కేంద్రంలోని విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్మన్‌గా పనిచేస్తున్నాడు. విధులకు హాజరవడానికి ఈ నెల 24వ తేదీ ఉదయం మార్కాపురం నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు. అయితే మార్గమధ్యంలో అతడి బైక్ అదుపు తప్పి, పైపులైన్ వేసేందుకు తీసిన కాలువలో పడిపోయినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఆ రోజు నుంచి కనిపించకుండా పోయిన శివ నాయక్. అటుగా వెళ్తున్న పశువుల కాపరి అక్కడ కుళ్ళిపోయి పడివున్న శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చారు.ఎర్రగొండపాలెం ఎస్సై పి.చౌడయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.మృతుడు శివ నాయక్‌గా గుర్తించారు.మృతుడు తమ్ముడు మంత్రు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై చెప్పారు. శివ నాయక్ మిస్సింగ్‌పై మార్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే 24న కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృతుడు శివ నాయక్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## నేడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక తాత్కాలికంగా రద్దు

సూర్యప్రతినిధి, బాపట్ల : జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నేడు రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ అధికారులతో వార్షిక నేర సమీక్షా సమావేశం ఉన్నందున ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నాడు తాత్కాలికంగా రద్దు చేశామన్నారు. వివిధ సమస్యలను విన్నవించుకోవడానికి సుదూర ప్రాంతాల నుండి రాదలిచిన వారు ఈ విషయాన్ని గమనించాలని ఎస్పీ తెలిపారు.

## దస్తావేజు పోయినది

బాపట్ల జిల్లా, నిజాంపట్నం మండలం, నిజాంపట్నం గ్రామ కాపురస్తురాలు మోపిదేవి వెంకటరాజు గారి భార్య మోపిదేవి వెంకటేశ్వరమ్మ అను నేను ది.24.12.2025వ తేదీన బాపట్ల సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయం ద.నెం. 3678/2015రుగా జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ విక్రయ ఒరిజినల్ దస్తావేజును జిరాక్స్ తీయించుటకు సంచిలో పెట్టుకొని చందోలు నుంచి పొన్నూరు ఆటోలో వెళ్ళుచుండగా మార్గ మధ్యలో పోయినది. దొరికిన వారు ఈ క్రింది మొబైల్ నెం.9963 306661లో సంప్రదించగలరు.



## ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి అభినందనలు తెలిపిన అమ్మవరపు శ్రీనివాసరెడ్డి

రాచర్ల, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గ శాసనసభ్యులు అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన టీడీపీ పార్టీ ఒంగోలు పార్లమెంట్ ట్రెజరర్ అంబవరపు శ్రీనివాస రెడ్డి .అంబవరపు శ్రీనివాస రెడ్డి కి తెలుగు దేశం పార్టీ ఒంగోలు పార్లమెంట్ ట్రెజరర్ గా నియామకం చేసినందుకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి కి ధన్యవాదాలు తెలియచేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీనివాస రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేస్తూ..పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలని, సమిష్టి శక్తితో విజయపథంలో ముందుకు సాగాలని,రాబోయే కాలంలో పార్టీ బలోపేతం దిశగా ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను నిర్వర్తిస్తూ ముందుకు సాగాలని కోరుతూ, శ్రీనివాస రెడ్డి భవిష్యత్తు లో మరిన్ని పదవులు పొందాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన భైరవకోన ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోన ట్రస్టుబోర్డు చైర్మనుగా అంబవరం గ్రామానికి చెందిన మండల టిడిపి సీనియర్ నాయకులు ముప్పాళ్ల శ్యామసుందరరాజు నియమితులైన సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు,ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈసం దర్భంగా ఎమ్మెల్యే ఉగ్రను ట్రస్టుబోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు పూలమాలవేసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా భైరవకోనను ఆధ్యాత్మికంగా పర్యాటకంగా భక్తులకు పర్యాటకులకు ఇబ్బందులు లేకుండా సేవలు అందించి భక్తుల అభిమానాన్ని పొందాలని భైరవకోనను మరింత అభివృద్ధికి కృషి చేసి ప్రజల మన్ననలు పొందాలని ఎమ్మెల్యే సూచించారు. ఈకార్యక్ర మంలో ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన వారిలో భైరవకోన ట్రస్టు బోర్డు చైర్మన్ ముప్పాళ్ల శ్యామసుందరరాజు,మండ టీడీపీ అధ్యక్షుడు బొబ్బూరిరమేష్, సొసైటీ చైర్మన్ చెరుకు పల్లె వెంకటరెడ్డి, బత్తుల వెంకటాద్రి, పలువురు నాయకులు ఉన్నారు.



## గవర్నర్ అబ్దుల్ నజీర్ కలిసిన ఎమ్మెల్యే

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల జిల్లా పాండురంగపురం, ఓడరేవు, సూర్య లంక బీచ్ గోల్డెన్ సాండ్స్ కు రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేరుకున్నారు. అబ్దుల్ నజీర్ గారికి పూల మొక్కలు అందజేసి జాయింట్ కలెక్టర్ బావన స్వాగతం పలికారు. బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు, బాపట్ల ఆర్డీఓ పి.గ్లోరియా, డి యం & హెచ్ ఓ.డాక్టర్ విజయమ్మ, డిఎస్పీలు రామాంజనేయులు, జగదీష్ నాయక్, తహశీల్దార్ షేక్ సలీమ,గవర్నర్‌కు స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



# మాట ఇచ్చాడు.. నెరవేర్చాడు...

గిద్దలూరు, మేజర్‌న్యూస్: స్థానిక శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ఆదేశాలతో పట్టణంలోని ఐసిడియస్ కార్యాలయంలో మంచినీటి బోరును ప్రారంభించారు. ఈనెల 19వ తేదీన ఐసిడియస్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలకు 5జి స్మార్ట్ ఫోన్ల పంపిణి కార్యక్రమంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి, అంగన్వాడీల సౌకర్యార్థం మంచినీటి బోరు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ మేరకు ఆదివారం సాయంత్రం ఐసిడియస్ కార్యాలయంలో మంచినీటి బోరును, ఎమ్మెల్యే ఆదేశాలతో పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేశావలి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ఐసిడియస్ కార్యాలయ ప్రాంగణంలో మంచి నీటి బోరును ప్రారంభించటం జరిగిందని, కూటమి పాలనలో ఎమ్మెల్యే సారథ్యంలో గిద్దలూరు పట్టణంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం మంచినీటి బోర్లు, సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు, ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజా పాలన సాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడియస్ సిడిపిఓ పూజిత, స్థానిక నాయకులు షేక్ మహమ్మద్ రఫీ, షేక్ చిన్న మాబు, 2వ వార్డు కౌన్సిలర్ బూనబోయిన చంద్రశేఖర్, టీడీపీ నాయకులు ఏలిశెట్టి వెంకటప్ప, బిల్లా రమేష్, బొర్రా రాఘవేంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కెల్లంపల్లిలో సినీనటి శ్రీలీలా సందడి





ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కెల్లంపల్లి గ్రామంలో శ్రీ లీల సందడి చేసింది. శ్రీలేల తాతయ్య క్విస్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నిర్మాణూరి నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా కెల్లంపల్లి వచ్చింది. గ్రామంలోని నాగర్పమ్మ అంకమ్మ తల్లి దేవాలయంలో బంధువులతో పాటు పూజలు నిర్వహించింది. తాతయ్య నాగేశ్వరావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపింది. అనంతరం తమ బంధువులు ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి యోగక్షేమాల గురించి అడిగి తెలుసుకుంది గ్రామంలోని యువతీ యువకులు స్త్రీలతో ఫోటోలు దిగడానికి ఎగబడ్డారు ఆమె రాకతో కెల్లంపల్లిలో సందడి





వాతావరణం నెలకొంది. స్త్రీలతో పాటు శ్రీలీలతో పాటు తాతయ్య నిడమానూరి నాగేశ్వరరావు అమ్మమ్మ చెంచులక్ష్మి, తల్లి స్వర్ణలత, సోదరులు శ్రీకర్, శ్రీదీప్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## వాస్తవాలను నిర్భయంగా అందించే పత్రిక సూర్య

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: సమాజంలో జరిగే వాస్తవ కథనాలను నిష్పక్షపాతంగా ప్రచురించడంలో సూర్య దినపత్రిక ప్రథమ స్థానంలో ఉంటుందని, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి సూచించారు. ఆదివారం తూర్పు నాయుడుపాలెంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో సూర్య దినపత్రిక 2026 నూతన సంవత్సర క్యాలెండర్ మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పత్రికలు ప్రజలకు, ప్రభుత్వానికి అనుసంధాన వారధిగా పనిచేస్తాయన్నారు. ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో సూర్య మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు సారధ్యంలో ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుపోవడంలో సూర్య పత్రిక ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య బ్రాంచ్ మేనేజర్ గొట్టిపాటి నాగేశ్వరరావు, సింగరాయకొండ రిపోర్టర్ కె. నరేష్, జరుగుమల్లి రిపోర్టర్ ఖాదర్ బాషా, మండలలా రిపోర్టర్లు పాల్గొన్నారు.

# భౌతిక శాస్త్రం పట్ల మాణిక్యరావు చేస్తున్న కృషి అభినందనీయం






రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భౌతిక శాస్త్రం పట్ల మంచి పరిజ్ఞానాన్ని అందిస్తున్న ఉపాధ్యాయులు యార్లగడ్డ పూర్ణ మాణిక్యరావు చేస్తున్న కృషి అభినందనీయం అని కె వి ఆర్ అండ్ జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు అన్నారు ఆదివారం భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు యార్లగడ్డ పూర్ణ మాణిక్యరావు కు సివి రామన్ మేడం క్యూరీ ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రతి ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాభ్యాసం చేయడం ద్వారా వారిలో ఉన్న సృజనాత్మకత బయటకు వస్తుందని తద్వారా ఉపాధ్యాయులకు పాఠశాలలకు మంచి గుర్తింపు పేరు వస్తుందన్నారు అలాంటి గుర్తింపు తెచ్చుకున్న మాణిక్యాలరావు అభినందనీలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి కే అలీన్, తదితరులు పాల్గొన్నారు.




## పోటాపోటీగా జాతీయ స్థాయి యోగాసనా పోటీలు

బాపట్ల మేజర్‌న్యూస్: అభ్యర్థుల యోగ ప్రదర్శనలతో కోలాహలంగా మారిన జిల్లెళ్ళమూడి,జాతీయ స్థాయి యోగాసన ఛాంపియన్షిప్ 2025 పోటీలు అత్యంత ఉత్కంఠ భరితంగా, పోటాపోటీగా కొనసాగుతున్నాయి. రెండవ రోజు ఆదివారం దేశవ్యాప్తంగా 16 రాష్ట్రాల నుండి అత్యుత్తమ ప్రతిభ కనబరచిన అభ్యర్థులు జాతీయ స్థాయిలో తమ సత్తాను చాటేందుకు ఉత్సాహంతో ఉరకలెత్తారు.వయసు వారిగా, విభాగాల వారీగా జరిగిన యోగాసన పోటీలలో ఆకాశమే హద్దుగా తమ ప్రతిభను జాతీయస్థాయి వేదికపై న్యాయమూర్తుల సమక్షంలో ప్రదర్శించారు. దేహాన్ని ధనస్సులా మార్చి, ఆసనాలను శరాలుగా సంధించిన అభ్యర్థులు ఉత్తమ శ్రేణి ప్రతిభ కనబరచి పలు ఆసనాలతో వీక్షకులకు కనువిందు చేశారు. ఇండియన్ యోగ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు బ్రిజ్ భూషణ్, ప్రధాన కార్యదర్శి మృణాల్ చక్రవర్తి, ఆంధ్రప్రదేశ్ స్టేట్ యోగా అసోసియేషన్ చైర్మన్ కళ్ళం హరినాద్ రెడ్డి, అధ్యక్షులు కూన కృష్ణదేవరాయులు, ప్రధాన కార్యదర్శి అల్లాడి రవికుమార్, అసోసియేషన్ సభ్యులు శీలం శ్రీనివాసరావు, రెడ్డి నాగరాజు తదితరులు పోటీలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.

# గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న బొలిశెట్టి




భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: నీతి అయోగ్ అమోదించిన మనం ఫౌండేషన్ వారు హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమం లో బోలిశెట్టి. శ్రీనివాసరావు కు గౌరవ డాక్టరేట్ అవార్డు అందించారు. అర్.శివకుమార్,సి ఈ ఓ,ఫ్రాంకలిన్ టెక్ మరియు ప్రముఖ తెలుగు సినీ దర్శకులు రేలంగి. నరసింహారావు,మనం ఫౌండేషన్ ఆర్గనైజర్ డాక్టర్.చక్రవర్తి చేతుల మీదుగా డాక్టరేట్ బిరుదు ప్రధానం జరిగింది.బొలిశెట్టి శ్రీనివాసరావు వివిధ ఆలయాల అభివృద్ధికి ఆర్థిక చేయూత,స్థానిక ఉన్నత పాఠశాలలో బాల బాలికలకు సైకిల్ స్టాండ్ ఏర్పాటు,పదవ తరగతి విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించటం,పరీక్షా సామాగ్రి పంపిణీ,అద్దేపల్లి హిందూ స్మశాన వాటిక అభివృద్ధి,దహన వాటిక నిర్మాణం,భట్టిప్రోలు ఫ్రెండ్స్ అసోసియేషన్ ద్వారా అద్దేపల్లి భట్టిప్రోలు గ్రామాల్లో వివిధ ప్రజాహిత కార్యక్రమాలకు చేయూతనివ్వటం జరిగింది.పేద బాల బాలికలకు ఆర్థిక చేయూత ఇవ్వటమే కాక అనేక కార్యక్రమాలను బొలిశెట్టి శ్రీనివాసరావు అందించడం జరిగింది. అందులో భాగంగా ఆయనకు అవార్డు అందటం గ్రామ ప్రజలు పలువురు శ్రీనివాసరావును అభినందిస్తున్నారు.








# పొలిటికల్ జోష్ !

సూర్య ప్రతినిధి, ఒంగోలు

ప్రకాశం జిల్లాలో అనేక మంది కీలక నాయకులు ఉన్నారు. విభిన్నమైన పార్టీలు కూడా ఉన్నాయి. కానీ.. ఒకప్పుడు ఉన్న వివాదాలు, ఎదురు దాడులు.. సవాళ్లు, ప్రతిసవాళ్లు వంటివి మాత్రం ఇప్పుడు కనిపించడం లేదు. దీనికి కారణం.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం, అభివృద్ధి, సంక్షేమం పైనే దృష్టి సారించడంతో ఇప్పుడు ప్రకాశం జిల్లాలో అధికార పార్టీ నాయకుల హవా మాత్రమే కనిపిస్తోంది. రాజకీయ వర్గాలలో 2025 సంవత్సరం సరికొత్త జోష్ నింపింది. 18 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో ప్రతిపక్ష వైసీపీ తన దూకుడును పెంచలేక పోయింది. ప్రజలు కూడా ఆ పార్టీని పెద్దగా పట్టించుకోలేదు. ఇక కూటమి పక్షాల్లో వివిధ నామినేటెడ్ పదవులు సమాంతరంగా దక్కాయి.

నియోజకవర్గాల వారీగా చూస్తే.... మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి కొండెపిలో ఎదురు లేదన్న చర్చ ఉంది. మరీ ముఖ్యంగా ఒంగోలు రాజకీ యాలు అందరికీ తెలిసిందే. ఇక్కడ నుంచి టీడీపీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ విజయం దక్కించుకున్నారు. ఆయన గతానికి భిన్నంగా కూటమి నాయకులను కలుపుకొని పోతున్నారు. ఇక్కడ టీడీపీ, జనసేన నాయకుల హవా మాత్రమే కనిపిస్తోంది. అది కూడా.. అందరూ కలిసి కట్టుగానే ఉన్నారు. మరో వైపు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ఒంగోలు నగర అభివృద్ధి పై దృష్టి సారించారు. అద్దంకి నియోజకవర్గంలోనూ.. దాదాపు ఇదే పరిస్థితి ఉంది. కేసులు కావొచ్చు.. గతంలో చేసిన అక్రమాలు కావొచ్చు.. మాజీ నాయకులు ఎవరూ నోరు విప్పడం లేదు. మంత్రిగా గొట్టిపాటి రవికుమార్ సక్సెస్ అయ్యారు. కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి జిల్లా అధ్యక్ష పదవి దక్కించుకొని అందరి నోట అసాధ్యుడు అనిపించుకుంటు న్నారు ఇక, పరుచూరు నియోజకవర్గంలో అయితే.. అసలు పోటీనే లేకుండా అధికార పార్టీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రాజకీయాలు సాగుతున్నాయి. ప్రజలకు మరింత దగ్గర అయ్యారు. వారి సమస్యలను ఎప్పటి కప్పుడు పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు. అలానే.. ఒకప్పుడు.. ఎర్రగొండపాలెంలో రాజకీయ దుమారం రేగేది. కానీ, ఇప్పుడు అలా లేదు. ఇక చీరాల నియో జకవర్గం అంటే.. రాజకీయ వివాదాలకు కేరాఫ్. కానీ, ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. మాజీ ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి సైలెంట్ అయ్యారు, అదే విధంగా కాంగ్రెస్లో ఉన్న ఆమంచి కృష్ణమోహన్ కూడా బయటకు రావడం లేదు. ఇదిలా ఉండగా, ఉపాధి, ఉద్యోగాల కల్పన అంశంలో కూడా జిల్లా మంత్రులు, ఎమ్మెల్యేలు తన ఇమేజ్‌ను బలోపేతం చేసుకుంటున్నారు. గతంతో పోలిస్తే ఈ ఏడాది వారి వ్యవహార శైలి భిన్నంగా ఉందన్న అభిప్రాయం ఉంది. ఇదే సమయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం, వాటి అమలుపై స్పష్టత ఇవ్వడం ద్వారా ప్రభుత్వం పై పాజిటివ్ భావన పెంచే ప్రయత్నం కూడా చేశారు.

## ఎన్నికల సమయంలో..

2024 ఎన్నికల సమయంలో మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తామని స్వయంగా చంద్రబాబు ప్రకటించారు. మార్కాపురం ఎన్నికల ప్రచార సమయంలో జిల్లా అంశంపై హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పలు సందర్భాల్లో కొత్త జిల్లా ఏర్పాటు అంశం ప్రస్తావనకు వచ్చింది. కొత్త జిల్లా ఏర్పాటు సాధ్యాలపై కసరత్తు చేస్తున్నట్లు చెప్పారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం నియోజకవర్గాలు కలిపి కొత్త జిల్లాను దాదాపుగా పూర్తయింది. ఇక అధికారికంగా ప్రకటించడమే తరువాయి. మరోవైపు పశ్చిమ ప్రకాశం ప్రజల దాహార్తిని తీర్చేందుకు కూటమి ప్రభుత్వం రూ.1,290 కోట్లతో తాగునీటి ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మార్కాపురంలో ఈప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, కనిగిరి, దర్శి, కొండపి, కందుకూరు నియోజకవర్గాల పరిధిలోని 31 మండ లాల్లోని 1,387 గ్రామాలకు తాగునీటి సమస్య తీరనుంది. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న సమస్యను పరిష్క రించేందుకు ప్రభుత్వంచిత్తశుద్ధితో పనిచేస్తోందనడానికి ఇదే నిదర్శనం.

## కనిగిరిలో ఎంఎస్ఎం పార్కును ప్రారంభించిన సీఎం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా పారిశ్రామిక అభివృద్ధికి ఊతం ఇచ్చే దిశగా కీలక అడుగు వేశారు. ఇందులో భాగంగా, ప్రకాశం జిల్లా కనిగిరిలోని పెదఈర్లపాడులో ముఖ్యమంత్రి పర్యటించి, ఎంఎస్ఎంఈ పార్కును లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా, రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 50 ఎంఎస్ఎంఈ పార్కులకు ఆయన వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. 329 ఎకరాల్లో విస్తరించి ఉన్న 15 పారిశ్రామిక పార్కులను సీఎం ప్రారంభించారు. మిగిలిన 35 ప్రభుత్వ, ప్రైవేటు ఎంఎస్ఎంఈ పార్కులకు 587 ఎకరాల్లో శంకుస్థాపన చేశారు. బాపట్ల జిల్లా, వేటపాలెం మండలం, నాయునపల్లిలో ఏర్పాటు చేయనున్న చేనేత పార్కుకు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలను పెంచడం, ఆర్థిక వృద్ధిని సాధించడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యం.

## పలు నామినేటెడ్ పోస్టుల భర్తీ

టీడీపీ అధ్యక్ష పగ్గాలందుకున్న కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర జిల్లాలో ఐదు నెలలు నుంచి పార్టీ పదవులకు కసరత్తు చేసిన టీడీపీ అధిష్ఠానం జిల్లా పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడిగా కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా నాగేశ్వరారులను నియమించింది. కాగా టీడీపీ నాయకుల నాయకత్వంలో సభ్యత్వ నమోదు, సూపర్ సిక్స్ సభ వంటి కార్యక్రమాల విజయవంతానికి పార్టీ శ్రేణులను ఏకతాటిపై నడిచారు.

## వీరయ్యచౌదరి హత్య విషాదం

నాగులుప్పలపాడు మాజీ ఎంపీపీ, టీడీపీ నాయకుడు ముప్పవరపు వీరయ్యచౌదరి హత్యకు గురి కావడం ఈ ఏడాది టీడీపీలో విషాదాన్ని అలుముకుంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో వీరయ్యచౌదరి ఒంగోలులో దారుణ హత్యకు గురైన విషయం విదితమే. గిద్దలూరు టీడీపీ మాజీ ఎమ్మెల్యే పిడతల రామ భూపాల్ రెడ్డి మృతి చెందారు. కొద్ది రోజులుగా వయసు రీత్యా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన కన్నుమూశారు.

## జిల్లాకు కొత్త అధికారులు

ఈ ఏడాది జిల్లా కు కొత్త పాలనాధికారులు వచ్చారు. జిల్లా కలెక్టర్‌గా రాజా బాబు, జిల్లా ఎస్పీగా హర్షవర్ధన్ రాజు, జిల్లా విద్యాశాఖాధికారిగా సీవీ రేణుకలు నియమితులయ్యారు. వీరే కాకుండా ఆయా శాఖలకు కూడా కొత్త అధికారులు రావడంతో జిల్లాలో అభివృద్ధి, సంక్షేమం, శాంతి భద్రతలు తదితర అంశాల్లో ముందుందని చెప్పాలి.













సూర్య
www.suryaa.com



# నెరవేరుతున్న..దశాబ్దాల కల..!

మొదటి పేజీ తరువాయి

దొనకొండ, కురిచేడు మండలాలను ప్రకాశం జిల్లాలో, మార్కాపురం నియోజకవర్గంలోని పొదిలి మండలాన్ని మార్కాపురం జిల్లాలోనే ఉండబోతున్నాయి. వెనుకబడిన ప్రాంతాల అభివృద్దే లక్ష్యంగా 1970లో ఒంగోలు జిల్లాను ఏర్పాటు చేశారు. 1972లో సమరయోధులు ప్రకాశం పంతులు పేరుమీద ప్రకాశం జిల్లాగా మార్చారు. ప్రస్తుత జిల్లా కేంద్రం ఒంగోలు, తాజాగా బాపట్ల జిల్లాలోకి వెళ్లిన చీరాల, పర్చూరు. అద్దంకి ప్రాంతాలను అప్పట్లో గుంటూరు జిల్లా నుంచి విడదీశారు. కొండపి, కందుకూరు, కనిగిరి దర్శిలోని కొంత ప్రాంతాన్ని అప్పటి నెల్లూరు జిల్లా నుంచి బయటకు తీశారు. గిద్దలూరు, మార్కాపురం, వైపాలెం నియోజకవర్గాల్లోని కొన్ని ప్రాంతాలను కర్నూ లు జిల్లా నుంచి విడగొట్టారు. జిల్లా ఏర్పాటు సమయంలోనే కొందరు నాయకులు పొదిలిని జిల్లాకేంద్రంగా చేయాలని డిమాండ్ చేశారు. అయితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వంలో సాధ్యం కాలేదు. దీంతో ఒంగోలును జిల్లాకేంద్రంగా చేశారు. ఒకప్పుడు మార్కాపురం కేంద్రంగా ఉన్న లోక్‌సభ నియోజకవర్గం కూడా పునర్విభజనలో రద్దయింది. అయితే రాయలసీమ నుంచి ప్రకాశం జిల్లాలో చేరిన తర్వాత ఆ ప్రాంత ప్రజల మనోభావాల్లో మార్పు వచ్చింది. ఆయా దశల్లో పాలనా వికేంద్రీకరణ జరిగిన సందర్భాల్లో జిల్లాకేంద్రం సుదూరంగా ఉండటం సమస్యగా మారి పశ్చిమ ప్రాంతాన్ని ప్రత్యేక జిల్లా చేయాలనే డిమాండ్ ఉద్భవించింది.

**సుదూరంలో జిల్లాకేంద్రం..**

ఇప్పటికీ పశ్చిమప్రాంతంలోని మారుమూల గ్రామాలకు వెళ్లాలంటే అధికారులకు, ప్రజాప్రతి నిధులకు రోజంతా సరిపోతుంది. ఒంగోలుకు గిద్దలూరు 140 కి.మీ, పుల్లలచెరువు మండలం 120 కి.మీ దూరంలో ఉన్నాయి. ఇక అటవీ ప్రాంత గ్రామాలకు అధికారులు కానీ, ఆయా సందర్భాల్లో పాలక ప్రజాప్రతినిధులు వెళ్లి రావాలంటే రెండు రోజులు పడుతుంది. దీంతో క్రమేపీ పశ్చిమ ప్రాంతవాసులు తమ ప్రాంతా న్ని ప్రత్యేక జిల్లా చేయాలని కోరారు. కానీ వైసీపీ ప్రభుత్వంలో అసలు ఈ ఊసే పట్టించుకోలేదు. 2024 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పశ్చిమప్రాంత ప్రజలకు హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని చంద్రబాబు స్వయంగా అప్పట్లో ప్రకటించారు. ఈ నేపథ్యంలో మార్కాపురం ప్రత్యేక జిల్లా హామీని అమలు చేసే దిశగా చర్యలు చేపట్టారు. 1970లో ఒంగోలు జిల్లా ఏర్పాటైనప్పటి నుంచి, మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ క్రమంలోనే 2024 ఎన్నికల సమయంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు.. తాము అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ కూటమి గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ప్రత్యేక జిల్లా ఏర్పాటుపై దృష్టి సారించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## విద్య, వైద్యంలో వెనుకబాటు

రాష్ట్రం విడిపోక ముందు వరకూ వైశాల్యం పరంగా పెద్ద రెవెన్యూ డివిజన్‌గా ఉన్న ఈ ప్రాంతంలో సరైన ప్రభుత్వ ఆసుపత్రి లేదు. మార్కాపురం ఏరియా వైద్యశాలకు జిల్లా ఆసుపత్రిగా నామకరణం చేసి మమ అనిపించారు. కానీ ఇక్కడ జ్వరం, కడుపు నొప్పి, కు.ని ఆపరేషన్లు మినహా తక్కిన ఏ ఆరోగ్య సమస్యలు తలెత్తినా ఒంగోలు, గుంటూరు, కర్నూలుకో పరుగులు తీయాల్సిందే. ఐదు శాసనసభ స్థానాలకు కేంద్రంగా ఉన్న మార్కాపురానికి ఇప్పటికీ పీజీ కేంద్రం లేదు. ప్రైవేటు విద్యాలయాలు మినహా ప్రామాణిక విద్యకు ప్రభుత్వరంగ స్థానం లేదు. వైపాలెం, కంభంల్లో మోడల్ డిగ్రీ కళాశాలల పేరుతో కోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వం భవనాలు కట్టించినా నేతల చేతులు తడిపేందుకన్నట్లు అవి మారిపోయాయి. అవి గ్రామాలకు దూరమై సరైన భద్రతా సౌకర్యాలు లేక నిరుపయోగంగా మారాయి. వేలాది మంది డిగ్రీ విద్యార్థులు పీజీ చదువులకు దూరప్రాంతాలకు వెళ్లలేక మధ్యలోనే ఆపేస్తున్నారు.

మరోవైపు మార్కాపురం, గిద్దలూరు, వైపాలెం, దర్శి, కనిగిరి నియోజకవర్గాలను కలిపి కొత్త జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. వైసీపీ ప్రభుత్వ హయాంలో జిల్లాల పునర్విభజన, కొత్త జిల్లాల ఏర్పాటు సమయంలో ఈ డిమాండ్‌ను పరిగణనలోకి తీసుకోలేదు. అయితే టీడీపీ కూటమి తాము అధికారంలోకి వస్తే మార్కాపురం కేంద్రంగా ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. సీఎం చంద్రబాబు నాయుడు ప్రస్తుతం ఆ హామీ అమలుపై దృష్టి సారించడంతో పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

## యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా నల్లూరి



చీమకుర్తి, మేజర్‌న్యూస్: యుటిఎఫ్ జిల్లా కార్యదర్శిగా నల్లూరి వెంకటేశ్వరరావు ఎంపిక య్యారు. ఆదివారం ఒంగోలులో జరిగిన యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సమావేశంలో నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. జిల్లా కార్యదర్శిగా నల్లూరి వెంకటేశ్వరరావు ఎనిమిదవ సారి ఎంపిక కావడం పట్ల నలుగురు యుటిఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అభినందనలు తెలిపారు. మండల యూటీఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు టి రోజా రావు, చలువాది శ్రీనివాసరావు, గౌరవాధ్యక్షులు ఎస్.కె ఖయ్యం భాష, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు మన్యం శ్రీనివాసరావు, అధ్యక్షురాలు ఉమాదేవి అభినందనలు తెలిపారు.

# లక్ష్యాన్ని కచ్చితంగా ఛేదించే నైపుణ్యం పొందాలి

**ఫైరింగ్ రేంజ్ వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్‌లో ఎస్పీ**



చీమకుర్తి, మేజర్‌న్యూస్: పోలీసులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పూర్తి స్థాయి పరిజ్ఞానం పెంపొందించుకోవాలని జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజ్ తెలిపారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫైరింగ్ సాధన ప్రక్రియలో భాగంగా చీమకుర్తి నందు గల జిల్లా ఫైరింగ్ రేంజ్ లో పోలీసు అధికారులకు నిర్వహించిన వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ సెషన్ ను ఆదివారం జిల్లా ఎస్పీ గారు సందర్శించి అక్కడ జరుగుతున్న ఫైరింగ్ ప్రక్రియను పరిశీలించి, అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఫైరింగ్ సాధన ప్రక్రియలో జిల్లా ఎస్పీ పాల్గొని, ఫైరింగ్ ప్రాక్టీస్ చేస్తున్న అధికారుల్లో ఉత్సాహం, మనోధైర్యాన్ని నింపారు. ఈ ఫైరింగ్‌లో ప్రతి అధికారి తప్పనిసరిగా పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలని, ఫైరింగ్‌కు సంబంధించి ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఫైరింగ్ రేంజ్‌లో క్రమశిక్షణ అత్యంత ప్రాముఖ్యత వహిస్తుందని, ఫైరింగ్ రేంజ్ అధికారుల సూచనల మేరకు అత్యంత జాగ్రత్తగా, ఏకాగ్రతతో ఫైరింగ్ చేయాలన్నారు. ప్రతి ఒక్క బుల్లెట్ లక్ష్యాన్ని ఖచ్చితంగా ఛేదించే నైపుణ్యం పొందాలని సూచించారు.కొత్తగా వచ్చిన ఆయుధాలపై పూర్తి స్థాయి తర్ఫీదు పొందుతూ, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల, ప్రభుత్వ ఆస్తుల, ధన మరియు ప్రాణాల రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించి జిల్లా పోలీసు శాఖ ఉన్నతి సాధనలో ఎల్లప్పుడూ ముందడుగు వేయాలని సూచించారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను అభినందించి, రివార్డ్స్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దర్శి డీఎస్పీ లక్ష్మీ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ వి. వి.రమణ కుమార్, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డిటిసి డిఎస్పీ జి.గురునాథబాబు, ఎఆర్ డిఎస్పీ కె.శ్రీనివాసరావు, సీఐలు,ఆర్ఐలు,ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కనిగిరికి పట్టాలపై వచ్చిన తొలి రైలు



పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: కనిగిరి రైల్వే స్టేషన్‌లో తొలి రైలు ఆదివారం రావడంతో చరిత్రలో సువర్ణాధ్యాయం ప్రారంభమైంది. ఏళ్ల తరబడి ప్రజల కలగా నిలిచిన రైల్వే అనుసంధానం సాకారం కావడంతో అభివృద్ధికి కొత్త వేగం వచ్చింది. ఈ రైలు రాకతో కనిగిరి నుంచి రాష్ట్రంలోని ప్రధాన పట్టణాలకు ప్రయాణ సౌలభ్యం పెరిగి సమయ వ్యయం తగ్గనుంది. వ్యాపారం, విద్య, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు విస్తృత అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి. ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంత ఆర్థిక చలనం మరింత పుంజుకోనుంది. ఇది కేవలం రైలు రాక కాదు కనిగిరి భవిష్యత్తుకు పట్టాలపై వేసిన చారిత్రక మైలురాయి. ప్రజల ఆశలు నిజమవుతూ పట్టణం అభివృద్ధి పరిపాకానికి సిద్ధమవుతుంది.

## ప్రతి వ్యక్తి ఫిలేరియా నివారణలో సహకరించాలి



పి.సి.పల్లి, మేజర్‌న్యూస్: బొట్లగూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 20 ఏళ్ల పైబడిన వ్యక్తుల కోసం రక్తపూతల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.డాక్టర్ దాదా షరీఫ్ మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఫిలేరియా నివారణలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పామూరు రెండు, నాలుగు సచివాలయ ప్రాంతాల ప్రజలకు రక్తపూతలు అందజేయడం జరిగిందన్నారు. కనిగిరి సబ్ యూనిట్ అధికారి రామాంజనేయులు, కో లొకేటెడ్ పిహెచ్ అధికారి బ్రహ్మానందం, హెల్త్ సెక్రటరీ విజయలక్ష్మి, మౌనిక, కార్యకర్తలు కృష్ణమోహన్, జె. సురేష్, నారాయణమ్మ, స్వాతి, లావణ్య, శ్రీలత తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న బొలెరో వాహనం



అర్ధవీడు, మేజర్‌న్యూస్: మండలంలోని గన్నేపల్లి వద్ద మోటార్ సైకిల్ ను బలెరా వాహనం ఢీకొనడంతో మోటార్ సైకిల్‌పై వెళ్తున్న ఇద్దరికీ గాయాలైన సంఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. వివరాల్లోకెళితే గ్రామానికి చెందిన షేక్ రసూల్, షేకు కాసింలు ఇద్దరూ మోటార్ సైకిల్ పై బొమ్మలింగం వైపు వెళు తుండగా బొమ్మలింగం నుండి ఎద్దులను తీసుకొని వస్తున్న బొలెరో లోడు బొమ్మలింగం గన్నేపల్లి బ్రిడ్జి వద్ద మూల మలుపులో బొలెరో వాహనం మోటార్సైకిల్ ఢీకొట్టింది. ఈ క్రమంలో మోటార్ సైకిల్ నడుపుతున్న ఇద్దరికీ గాయాలు కాగా కంభం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు వైద్యులు అందుబాటులో లేని కారణంగా మార్కాపురం ప్రభుత్వ వైద్యశాలకు పంపించడం జరిగిందని పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## నారకొండలో టిడిపి నాయకుల పూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండల రెడ్డిగారికొత్తపల్లె సమీపంలో నారకొండపై వెలసి మహి మాన్విత మైన శ్రీధ్యానసారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం పలువురు టిడిపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉదయం శ్రీస్వామివారికి దేవస్థానం నిర్వాహ కులు పాశం పెద్దక్క పూజారి రోశిరెడ్డి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి యన్.సి.మాలకొండయ్య, మండల టిడిపి సీనియర్ నేత మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు పి.మాల్యాద్రి, తోట వెంకటరావు, పోకల మాల కొండయ్య, రేనాటి వెంకటేశ్వర్లు, పి.సత్యం, చావా సుబ్బయ్య ఉన్నారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహ ణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ ఆధ్వర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి కర్పూరహారతులు ఇచ్చారు. అనంతరం దేవస్థానంవారు దాతల సహకా రంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇఓ శ్రీగిరిరాజనరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారా యణ, పలువురు ప్రముఖులు, భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు జిల్లా పోలీస్ 'మీకోసం' తాత్కాలికంగా రద్దు


**జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు**



ఒంగోలు, మేజర్‌న్యూస్: పోలీసుల వార్షిక నేర సమీక్షా సమావేశం జరగనున్న దృష్ట్యా జిల్లా పోలీస్ కార్యాలయంలో నేడు సోమవారం నిర్వహించవలసిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఫిర్యాదులు చేయుటకు అనవసరమైన వ్యయ ప్రయాసలు పడి జిల్లా పోలీస్ కార్యాలయానికి రావద్దని ఎస్పీ కోరారు.

# కార్యకర్త సేవలకు గౌరవం

పీసీపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తున్న కార్యకర్తల సేవలకు పార్టీ నాయకత్వం తగిన గుర్తింపు ఇస్తుందని కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం కనిగిరి అమరావతి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టిడిపి క్లస్టర్ 2 ఇన్‌చార్జి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరికి ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమాల అమలులో చురుకైన పాత్ర, కార్యకర్తల సమన్వయంలో నిబద్ధత గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి చేస్తున్న నిరంతర కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలోనూ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ అసలైన బలం అని పేర్కొన్నారు. నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలకు ఎప్పటికప్పుడు గుర్తింపు ఇవ్వడమే పార్టీ సంప్రదాయమన్నారు. తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని పార్టీ ఆశయాల కోసం భవిష్యత్తులోనూ మరింత నిబద్ధతతో పనిచేస్తానని అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి తెలిపారు





## యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి

రాచర్ల, మేజర్‌న్యూస్: రాచర్ల మండల యుటిఎఫ్ గౌరవ అధ్యక్షులు బి.రాధాక్రిష్ణమూర్తి, మెమెంటో, శాలువా, పూలమాలతో యుటిఎఫ్ ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు.

## విద్యుత్తు వినియోగదారులకు శుభవార్త

రాచర్ల, మేజర్‌న్యూస్: మీ గృహ విద్యుత్ సర్వీస్ నెంబర్లకు అదనపు లోడ్ అనగా అడిషనల్ లోడ్ స్వచ్ఛందంగా పెంచుకుంటే విద్యుత్ శాఖ వారు 50శాతం తగ్గింపు సౌకర్యం కల్పిస్తున్నారు ఒక్క కిలో వాట్‌కి 1250 తగ్గును, ఈ అవకాశం నేటి నుంచి ఈ నెల 31వ తేది సాయంత్రం వరకు ఉండును. విద్యుత్ వినియోగదారులు వినియోగించుకోగలరని విద్యుత్ శాఖ అధికారులు ప్రకటనలో తెలిపారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మీ పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరు చిన్నా తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో టిడిపి నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. 2గంటలకు దర్శి పట్టణం, ఎల్‌పి రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఉత్తమ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభినందన పత్రాలు అందజేస్తారు. సాయంత్రం 4గంటలకు 19వ వార్డ్ పుచ్చలమెట్ట, ఆర్.టి.సి డిపో దగ్గర సైడ్ డ్రైన్స్‌కీ శంఖు స్థాపన చేస్తారు. 4.30 గంటలకు 4వ వార్డ్‌లో సైడ్ డ్రైన్స్‌కీ శంఖు స్థాపన చేస్తారు. 5గం.లకు హ్యాపీ హోమ్స్ నందు హైమాస్ - లైట్ ప్రారంభోత్సవం చేస్తారు. కావున దర్శి నియోజకవర్గంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్,బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్నా కోరారు.

## సనాతన సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు పిలుపు

పీసీపల్లి, మేజర్‌న్యూస్: పీసీపల్లి మండల కేంద్రంలోని పోలేరమ్మ గుడి సమీపంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘన విజయంగా ముగిసింది. గౌరవ అధ్యక్షులుగా గోపవరపు చెన్నారెడ్డి వ్యవహరించగా మహిళా కన్వీనర్ మారెళ్ళ పుష్పవతి హాజరయ్యారు. ప్రాంత శారీరక ప్రముఖ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు సామాజిక సమరసతను పాటిస్తూ స్వదేశీ వస్తువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కుటుంబ బోధన మరియు పౌర విధులు నిబద్ధతతో ఆచరించాలి పిలుపునిచ్చారు. మాతృభాషలో విద్య ప్రాముఖ్యతను వివరించి మాతృభాషలో విద్య వల్ల పిల్లల మానసిక వికాసం మెరుగవుతుందన్నారు. ఇతర భాషల్లోనూ వారు మంచి పట్టు సాధిస్తారు అని పేర్కొన్నారు.



సింధూరం, పసుపు, ముగ్గు వంటి సంప్రదాయాలు మూఢనమ్మకాలు కాకుండా శాస్త్రీయతతోనిదని వివరించారు. హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని దీని ద్వారా భారత్ బలమైన దేశంగా ఎదిగి ప్రపంచానికి గురువుగా మారగలదని చంద్రశేఖర్ తెలిపారు.

## ద్విచక్ర వాహనంపై నుండి పడి యువకుడు మృతి



బల్లికురవ, మేజర్‌న్యూస్: బల్లికురవ నుంచి చెన్నుపల్లి వెళ్ళే రహదారిలో శనివారం రాత్రి ద్విచక్ర వాహనంపై నుండి పడి యువకుడు అనుమానాస్పద రీతిలో మృతి చెందాడు. వివరాలలోకెళితే బల్లికురవ ఎస్సీ కాలనీకి చెందిన అమర్తపూడి ప్రశాంత్‌కు ఐదు మాసాల క్రితం సంతమాగులూరు మండలం మక్కెన వారి పాలెం గ్రామానికి చెందిన యువతీతో వివాహం జరిగింది.రాత్రి పది గంటల సమయంలో బల్లికురవ, చెన్నుపల్లి రహదారిలోని ఒక పెట్రోల్ బంకులో పెట్రోల్ కొట్టించుకుని మక్కినవారిపాలెం అత్తగారింటికి బయలుదేరాడు. ఏం జరిగిందో తెలియదు కానీ ఆదివారం తెల్లవారుజామున రహదారి పక్కనే ఉన్న కాలువలో ద్విచక్ర వాహనంతో పాటు ప్రశాంత్ పడిపోయి ఉన్నాడు.ద్విచక్ర వాహనానికి ఏ విధమైన దెబ్బలు లేకపోవడం మక్కెన వారి పాలెం వెళ్లేందుకు బయలుదేరిన యువకుడు బల్లికురవ వైపు వాహనంతో పాటు పడిపోయి ఉండటం కుటుంబ సభ్యులను అనుమానాలకు గురిచేసింది. ఆదివారం ఉదయం బహిర్భూమికి వెళ్లిన వ్యక్తులు ప్రమాదాన్ని గుర్తించి 108కు సమాచారం అందించారు. ప్రశాంత్ అప్పటికే మృతి చెందినట్లు సిబ్బంది తెలియజేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట వైద్యశాలకు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై నాగరాజు కేసు నమోదు చేసి చేస్తున్నారు.

## వెంకట నాగరత్నం దినకర్మలో ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో ఆదివారం జరిగిన సంస్కరణ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు తల్లి వెంకట నాగరత్నం కు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరత్నం చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగరత్నం కుమారులు సురేష్ బాబు, శ్రీనివాసరావు, అల్లుడు, కుమార్తె లైన మన పాటి వెంకట్రావు, సుజాతలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూక సాని బాలాజీ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మాజీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్. మాధవి లత, నియోజవర్గ టిడిపి టీఎన్టీయూసీ అధ్యక్షులు మందాడి వెంక టేశ్వర్లు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు పావు లూరి నారాయణస్వామి చౌదరి, చీమకుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టిపా టి రాఘవరావు, మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీని వాస రావు, మాజీ ఎంపీటీసీ. నల్లూరి భాస్కర రావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిపిఎం నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, కాలం సుబ్బారావు, కోతి కోటేశ్వర రావు, ఎస్ కొండలరావు, చేజర్లయ్య పాల్గొన్నారు.

## పాలేటిపల్లె రహదారి నరకమార్గం

పీసీపల్లి, మేజర్‌న్యూస్: పాలేటి పల్లెకి వెళ్లే ప్రధాన రహదారి గుంతల సముద్రంగా మారింది. చిన్న వర్షం కురిసినా రోడ్డు మునుగుతూ ప్రయాణికుల భయానికి కారణమవుతుంది. ద్విచక్ర వాహనదారులు తరచుగా కిందపడి గాయపడుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు మరింత ప్రమాదకరం. అత్యవసర అంబులెన్స్ రాక కారణంగా వైద్య సేవలు ఆలస్యం అవుతున్నాయి. గ్రామ వృద్ధులు, గర్భిణులు సక్రమ వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు బురద రోడ్ల కారణంగా సమయానికి చేరుకోలేక తల్లిదండ్రులను ఆందోళనలో ముంచుతున్నారు. ప్రతి చిన్న వర్షం రహదారిని చెరువుగా మార్చేస్తుంది. వాహనాలు మునిగి, ప్రయాణికులు గుమ్మంగా వెళ్లాల్సి వస్తోంది. అధికారులు పట్టీ పట్టనట్లుగా ఉండటంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి తక్షణ పరిష్కారం తీసుకోవాలని వాహన ప్రమాదాలు నివారించాల్సిందని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## ఆనందంగా అంబేద్కర్ నగర్లో ఆటలు

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: క్రిస్మస్, నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా చిన్నగంజాం అంబేద్కర్ నగర్లోని పెద్ద చర్చి వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. క్రికెట్ పోటీలు, చిన్నారులకు రన్నింగ్, లెమన్ అండ్ స్పూన్, మ్యూజికల్ చైర్స్, యువకులకు వాలీబాల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. క్రికెట్ టోర్నమెంట్‌ను పొన్నూరు స్టేట్ ఎక్సైజ్ శాఖ సీఐ మేడికొండ రమేష్ బాబు, ఆయన సతీమణి వ్యవసాయ శాఖ అధికారి అన్నపూర్ణ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. చిన్నారుల ఆటలను నెల్లూరు సెంట్రల్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ మేడికొండ సూరిబాబు ప్రారంభించగా, వాలీబాల్ టోర్నమెంట్‌ను పాఠశాల రికార్డు అసిస్టెంట్ మేడికొండ కుమార్ ప్రారంభించారు. ఉద్యోగుల సంఘం సభ్యులు గుంటూరు వినయ్ పర్యవేక్షణలో క్రీడలు కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని క్రీడలను తిలకించారు.

# హ్యాపీ సండే హాజరైన కమిషనర్ రఘునందన్ రెడ్డి



బాపట్ల, మేజర్‌న్యూస్: పురపాలక సంఘం అనుసరించి ,గౌరవ బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాలను అనుసరించి, బాపట్ల శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఆదివారం అంబేద్కర్ సర్కిల్ వద్ద హ్యాపీ సండే కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు.ఈ కార్యక్రమము మునిసిపల్ కమిషనర్ రఘునాథ రెడ్డి జ్యోతి వెలిగించి ప్రారింభిం చారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ సాంప్రదాయ నృత్యాల ప్రాముఖ్యతను, వాటి ద్వారా సంస్కృతీ పరిరక్షణకు కలిగే పాత్రను వివరించారు. అలాగే, ఈ నృత్యాల ద్వారా యువతకు సాంస్కృతిక వారసత్వం పట్ల అవగాహన పెంచే అవకాశముందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల విద్యార్థులు కూచిపుడి, భరతనాట్యం వంటి నృత్యాల ద్వారా మన సంస్కృతీను ప్రదర్శించి, అందరినీ ఆకర్షించారు.పూర్వ కళ అయిన కర్ర సాము ప్రత్యేకంగా అలరించింది.చిన్నారుల నృత్యాలు ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచి ప్రజలను మంత్రముగ్ధులను చేశాయి .ఈ కార్యక్రమము నందు పట్టణ ప్రణాళిక అధికారి సర్వేపల్లి మల్లిఖార్జున రావు,రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివరామ కృష్ణ,శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా,పట్టణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు,రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు నారాయణ భట్టు ,రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రెయ ,స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు,పట్టణ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన సిఐ శ్రీనివాసరావు



మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన యార్లగడ్డ శ్రీనివాస రావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# ప్రకాశం భవనంలో 'మీకోసం'లో 'రెవెన్యూ క్లినిక్': కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. ఈ దిశగా ప్రతి సోమవారం కలెక్టరేట్లో జరిగే 'మీకోసం' కార్యక్రమంలో ప్రత్యేకంగా 'రెవెన్యూ క్లినిక్' ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఈనెల 29వ తేదీ నుంచి 'మీకోసం' కార్యక్రమంలో రెవెన్యూ అంశాలకు సంబంధించి వచ్చే అర్జీల పరిష్కారానికి ఐదు ప్రత్యేక టేబుళ్ళు ఏర్పాటు చేస్తారు. ఈ విధంగా ఆర్.ఓ.ఆర్, పాస్ పుస్తకము, ఆర్.ఓ.ఎఫ్.ఆర్, ఏజెన్సీ భూములు, రీ సర్వే టేబుళ్లు ఏర్పాటు చేసి సంబంధిత రికార్డును కూడా అందుబాటులో ఉంచుతారు. రెవెన్యూ క్లినిక్‌లో ప్రత్యేకంగా రిసెప్షన్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. అందులోని సిబ్బంది అర్జీదారుతో మాట్లాడి సమస్య ఏమిటో తెలుసుకుని సంబంధిత టేబుల్ వద్దకు అర్జీదారును పంపుతారు. అన్ని పరిశీలించాక భూమి స్వభావము, సమస్య, దాని పరిష్కారానికి చేపట్టే కార్యాచరణ (ఏ.టి.టి)తో కూడిన రిపోర్టును అర్జీదారుకు అందజేస్తారు. ఒకవేళ సమస్య సివిల్ అంశానికి సంబంధించినది అయితే న్యాయ పరమైన సలహా కూడా అందిస్తారు. రెవెన్యూ క్లినిక్‌కు వచ్చే తీవ్రమైన అంశాలు, న్యాయపరమైన వ్యవహారాలపై జాయింట్ కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్ స్థాయిలో చర్చలు జరిపి పరిష్కారం చూపుతారు. ప్రతిరోజూ ఉదయం కలెక్టర్, జాయింట్ కలెక్టర్, సబ్ కలెక్టర్ ఈ రెవెన్యూ క్లినిక్ పిటిషన్లపై సమీక్షిస్తారని ఆయన తెలిపారు. క్షేత్రస్థాయి అధికారులు సరైన చర్య తీసుకున్నారని నిర్ధారించుకున్నాకే ఈ పిటిషన్‌ను ముగిస్తామని కలెక్టర్ తెలిపారు. రెవిన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఈ విధంగా ప్రత్యేక దృష్టి సారించినందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

## నేడు గొట్టిపాటి లక్ష్మీ పర్యటన



దర్శి మేజర్ న్యూస్. దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరు చిన్నా తెలిపారు..మధ్యాహ్నం : 12.00 పెద్ద ఉయ్యాలవాడ గ్రామం లో టిడిపి నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొంటారు. 2.00 గంటలకు దర్శి పట్టణం, ఎల్.పిరోడ్డులోని తెలుగు దేశంపార్టీ కార్యాలయం వద్ద ఉత్తమ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభినందన పత్రాలు అందజేస్తారు. సాయంత్రం:4.00గంటలకు 19వవార్డ్ పుచ్చలమెట్ట, ఆర్.టి.సి డిపో దగ్గర సైడ్ డ్రైన్స్ కీ శంఖు స్థాపన చేస్తారు. 4.30 గంటలకు 4వ వార్డ్ లో సైడ్ డ్రైన్స్ కీ శంఖుస్థాపన చేస్తారు. 5.00 గం౹౹ఎ హ్యాపీ హోమ్స్ నందు హైమాస్ - లైట్ ప్రారంభోత్సవంచేస్తారు. కావున దర్శి నియోజకవర్గంలోని టిడిపి మండలపార్టీ అధ్యక్షులు,వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్, బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్య క్షులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్నా కోరారు.





# క్రీడలతోనే యువతకు భవిష్యత్తు

### ఉగ్రన్న మెగా క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు ఎమ్మెల్యే ఉగ్ర బహుమతులు ప్రదానం

### - పోతిరెడ్డి తిరుపతిరెడ్డి చొరవతో విజయవంతమైన టోర్నమెంట్

పామూరు, మేజర్ న్యూస్ : క్రీడలతోనే యువతకు భవిష్యత్తు ఉంటుందని మైదానాల్లో పెరిగే క్రమశిక్షణ, ఐక్యత, పోటీ తత్వమే జీవితంలో విజయాలకు బాటలు వేస్తాయి అని కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు.క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పర్వదినాల శుభసందర్భంగా టిడిపి కనిగిరి నియోజకవర్గ సీనియర్ నాయకులు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఉగ్రన్న మెగా క్రికెట్ టోర్నమెంట్ కనిగిరిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో గత ఐదు రోజుల నుంచి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. శనివారం జరిగిన విజేతల బహుమతి ప్రదాన కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే, టిడిపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులతో పాటు నగదు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో

మొదటి బహుమతి రూ.50,000,

రెండవ బహుమతి రూ.25,000,

మూడవ బహుమతి రూ.15,000,

నాలుగో బహుమతి రూ.10,000 చొప్పున విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ యువతను చెడు మార్గాల నుంచి దూరంగా ఉంచే శక్తి క్రీడలకే ఉందన్నారు. అందుకే కనిగిరిలో క్రీడా కార్యక్రమాలకు నిరంతర ప్రోత్సాహం అందిస్తాం అన్నారు. పండుగల సందర్భంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి బహుమతులు అందజేసిన పోతిరెడ్డి తిరుపతిరెడ్డిని ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అభినందించారు.టోర్నమెంట్‌కు బహుమతి ప్రదాతగా, ప్రధాన నిర్వాహకుడిగా కీలక పాత్ర పోషించిన టిడిపి నియోజకవర్గ సీనియర్ నాయకుడు పోతిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కనిగిరి యువతలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే ఈ టోర్నమెంట్ లక్ష్యం అన్నారు. పండుగల సమయంలో క్రీడల ద్వారా ఐక్యత పెరగాలన్నారు.ఈ కార్యక్రమంలో కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫూర్, టిడిపి నాయకులు, క్రీడాభిమానులు, యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు భరోసా


### పరామర్శించిన మంత్రి డోలా, ఎమ్మెల్యే కందుల



పొదిలి, మేజర్ న్యూస్: మర్రిపూడి మండలం తంగెళ్ల గ్రామం వద్ద చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాద బాధితులకు ప్రభుత్వం తరపున పూర్తి అండగా ఉంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి హామీ ఇచ్చారు. ఆదివారం ఆయన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి మృతుల కుటుంబాలను పరామర్శించి, వారిలో ధైర్యాన్ని నింపారు. తంగెళ్ల గ్రామానికి చెందిన డేవిడ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంపై మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బాధితుని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అలాగే గుల్లసముద్రం గ్రామానికి చెందిన కొల్లా నాగార్జున గాయపడి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మరణించడంతో పోస్టుమార్టం నిమిత్తం పొదిలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఈ సందర్భంగా మంత్రి డోలా, ఎమ్మెల్యే కందుల ఆయన మృతదేహాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. బాధితులను పరామర్శించిన అనంతరం మంత్రి పొదిలి ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వరికుంట్ల అనిల్, రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శి ఆవులూరి ఎలమంద, జిల్లా కార్యదర్శి ఎర్రంరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, మండల అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, మాజీ మండల అధ్యక్షులు మేగడ ఓబులరెడ్డి, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మొహమ్మద్, మాజీ సర్పంచ్ కాటూరి చిన్నబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు పో పూరి నరేష్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, తానికొండ వెంకటరావు, కల్లూరి సోమయ్య, తాటి రెడ్డి వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ ల్యాండింగ్ మార్చాలి

### మంత్రి స్వామికి బాధిత గ్రామాల ప్రజలు వినతి



టంగుటూరు, మేజర్ న్యూస్: సింగరాయకొండ జాతీయ రహదారిపై కలికి వాయి ఫ్లై ఓవర్ వద్ద నుంచి కనుమళ్లరోడ్డు వరకూ 3.6 కి.మీమేర నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ మరొక చోటకు మార్చాలని కోరుతూ మూలగుంటపాడు, సింగరాయకొండ, కనుమళ్ల, కలికి వాయి గ్రామస్థులు ఆదివారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాలయంలో మంత్రి డా.డోలా శ్రీబాల వీరాంజనేయస్వామిని కలసి వినతి పత్రం అందజేశారు. రన్ వే వలన సింగరాయకొండ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతోందని నాలుగు గ్రామాల ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే రన్ వేను మరోచోటకు తరలించాలని వారు మంత్రిని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ పరిశీలించి న్యాయం చేస్తామని తెలిపారు.

# ఉద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం

### ఫిబ్రవరి 5న ఏపిజేఏసి అమరావతి ఆవిర్భావ మహా సభను జయప్రదం చేయాలి

### రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు పిలుపు




ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్న ఏపిజేఏసి అమరావతి ఆవిర్భావ దినోత్సవాన్ని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలను జయప్రదం చేసేందుకు చేపట్టిన జిల్లాల పర్యటనలో భాగంగా ఆదివారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంలో అమరావతి ప్రకాశం జిల్లా చైర్మన్ పిన్నిక మధుసూదన్‌రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర అసోసియేట్ చైర్మన్ టివి ఫణి పేరాజు, విఆర్‌వో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయకుమార్, ఉమెన్ అసోసియేట్ స్టేట్ చైర్‌పర్సన్ సైకం శివకుమారి రెడ్డి, గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు వి. ఆర్లయ్య, క్లాస్-5 ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు మల్లేశ్వరరావు, ఏపి విఆర్వో అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ అనుపమ, ప్రకాశం జిల్లా మహిళా చైర్‌పర్సన్ ఎన్. జయలక్ష్మి, జనరల్ సెక్రెటరీ ఎన్. శ్రీదేవి, విఆర్ఏ అసోసియేషన్ బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వరంగ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏపిజేఏసి అమరావతి ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. అమరావతిలో వ్యక్తుల ప్రాధాన్యత ఉండదని, సంఘాల ద్వారా ఉద్యోగుల సమస్యల పరిష్కరించడం ముఖ్య లక్ష్యమని తెలిపారు. అమరావతిలో ఉన్న 94 సంఘాలలో 78 సంఘాలు రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ప్రభుత్వానికి ఉద్యోగులకు మధ్య వారధిలా పనిచేస్తున్నాయన్నారు. ఫిబ్రవరి 5వ తేదీన ఏపిజేఏసి అమరావతి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన రాష్ట్ర 'మహాజనసభ'కు ఉద్యోగులు వేలాదిగా హాజరై జయప్రదం చేయడం ద్వారా ఉద్యోగుల ఐక్యతను చాటాలన్నారు. అందులో భాగంగానే జిల్లాల పర్యటనలో భాగంగా నేడు ఒంగోలు రావడం జరిగిందన్నారు. గత వైసిపి ప్రభుత్వంలో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారని, నూతనంగా ఏర్పడ్డ కూటమి ప్రభుత్వంలో రెండు సంవత్సరాలుగా అనేక రకాల ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళుతున్నామని, అందుకు సంబంధించిన కార్యాచరణను రాష్ట్ర మహాజన సభలో చర్చించి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఉద్యోగాలకు రావాల్సిన ఐఆర్, పిఆర్సీ, డిఏ తదితర ఆర్థికపరమైన సమస్యలను ప్రభుత్వం తీర్చే విధంగా మనమందరం ఐక్యతగా ప్రభుత్వానికి తెలియ చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిజేఏసీ అమరావతి జిల్లా చైర్మన్ పిన్నిక మధుసూదన్‌రావు, అసోసియేటెడ్ చైర్మన్ కృష్ణమోహన్, ట్రెజరర్ జేపిఎస్ కుమార్, వైస్ చైర్మన్లు బెజవాడ రవి, వి. తిరుపతి స్వామి, వి. ప్రసన్నాంజనేయ కుమార్, వై. వెంకట్రావు, ఆర్. పద్మ, కె. వెంకటేశ్వర్లు, బి. రమేష్ బాబు, సెక్రటరీ జనరల్ ఎస్. పోలయ్య, సెక్రటరీలు పి. శిరీష్ బాబు, అబ్దుల్లా, వై. ప్రశాంత్ నాయుడు, బి. రాజేష్ బాబు, కె. వెంకటేశ్వరరాజు, వైస్ చైర్మన్ ఊతకోలు శ్రీనివాసరావు, సెక్రటరీ కె. శ్రీనివాస వర్మ, వైస్ చైర్మన్ విశ్వరూపాచారి, సెక్రటరీలు కె. జానయ్య, శ్రీనివాసరావు, డా. బాలకృష్ణ, డా. బాలాజీ, లావణ్య, సుబ్రహ్మణ్యం, కరిముల్లా, తదితరులు పాల్గొన్నారు.

# భీమావారిపాలెంకి స్మశాన వాటికకు వెళ్లే దారి నిర్మించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నిజాంపట్నం మండలం అడవులదీవి గ్రామ పరిధిలోని భీమావారిపాలెం గ్రామంలో స్మశానవాటికకు వెళ్లే రహదారి పూర్తిగా దుర్భరంగా మారి గ్రామస్తుల పాలిట శాపంగా మారింది.కనీస మౌలిక వసతి అయిన రహదారి లేకపోవడం వల్ల మానవీయ విలువలను కుదిపేసే పరిస్థితులు చోటుచేసుకుంటున్నాయి.ఆదివారం అడవులదీవి గ్రామ పోతురాజు రేమాల వీరాస్వామి స్వర్గస్తులయ్యారు. ఆయన పార్థివదేహాన్ని స్మశానవాటికకు తరలించేందుకు సరైన దారి లేక గ్రామస్తులు నీళ్లలో నడుచుకుంటూ వెళ్లాల్సిన దయనీయ పరిస్థితి ఏర్పడింది.గ్రామం నుంచి స్మశానవాటిక వరకు ఉన్న మార్గం మొత్తం మట్టిలో మునిగి, నీటమునిగిన స్థితిలో ఉండటంతో మృతదేహాన్ని భుజాలపై మోసుకుంటూ నీళ్ల మధ్యగా నడవాల్సి వచ్చింది.ఈ హృదయవిదారక దృశ్యాలను చూసిన స్థానికులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు.గత కొన్ని సంవత్సరాలుగా భీమావారిపాలెం గ్రామంలో ఇదే దుస్థితి కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు శాశ్వత పరిష్కారం చూపలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మృతదేహాలను స్మశానవాటికకు తీసుకువెళ్లే ప్రతిసారి ఎదురవుతున్న ఈ అవమానకర పరిస్థితిపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి భీమావారిపాలెం స్మశానవాటికకు తక్షణమే శాశ్వత రహదారి నిర్మించాలని గ్రామస్తులు కోరుతున్నారు.




## కాంగ్రెస్ పార్టీకి 140 వసంతాలు

బాపట్ల, మేజర్‌న్యూస్: జాతీయ కాంగ్రెస్ పార్టీ 140 వ వ్యవస్తపాక దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పి.సి. సి సెక్రటరీ గంటా అంజి బాబు. కాంగ్రెస్ పార్టీ కి బాపట్ల ప్రాంతం నుండి ముఖ్య మంత్రి, గా పార్లమెంట్ సభ్యులు గా కేంద్ర మంత్రులు గా పోటీ చేసిన ఘనత బాపట్ల కు దకూతుందని అయన ఆదివారం తన నివాసంలో తెలిపారు. ప్రజల యొక్క అవసరాలను దృష్టిలో పెట్టుకొని అ నాడు నెహ్రూ ఎన్నో సేవలదించారు. నెహ్రూ,రాజీవ్ గాంధీ నాయకత్వం లో ప్రజలకు ప్రజారాంజయాకమైన పాలనా అందించరని అంజి బాబు తెలిపారు. బి. జె. పి నాయకులు కాంగ్రెస్ పార్టీ నేతలు పెట్టిన పేర్లను తొలగించటం ఎంతో శోచనీయం.



## సిపిఐ జెండా ఆవిష్కరణ

బాపట్ల, మేజర్‌న్యూస్: పట్టణంలో ఉప్పరపాలేం రోడ్డు వద్ద ఉన్న కామ్రేడ్ జేబీ శ్రీధర్ స్మారక స్థూపం దగ్గర సిపిఐ 100 సంవత్సరాలు పూర్తి చేసుకుని 101 వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నిండు నూరేళ్లు నిండిన సిపిఐ జెండాను ఆదివారం సిపిఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సీనియర్ నాయకులు ముత్తిరెడ్డి నాగేశ్వరరావు మామిడి బత్తుల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా నాయకులు ముత్తిరెడ్డి శ్రీనివాసరావు అంజి ఫణి ఎలుక కొండలు ఎలమంద జాన్సన్ గోపిరాజు కోకి కొండారెడ్డి వల్లే వెంకటేశ్వర్లు తాత సాంబశివరావు నరసింహ నాగరాజు తన్నీరు ర్యాన్ అప్పిల సరోజ తదితరులు పాల్గొన్నారు.



## సలగలను కలిసిన అల్లం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పార్లమెంట్ కమిటీ సభ్యులుగా నియమితులైన సందర్భంగా బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబును మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపిన టీడీపీ బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు అల్లం గోపి కృష్ణ, మద్దాల ముసలయ్య, జిల్లా కార్యదర్శి కూచిపూడి ఝాన్సీ రాణి. సలగల రాజశేఖర్ బాబు సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## పిల్లల భవిష్యత్తుకు అంగన్వాడీలు దోహదం: సిడిపిఓ



అమృతలూరు (భట్టిప్రోలు)మేజర్ న్యూస్: పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు అంగన్వాడి కేంద్రాలు ఎంతగానో దోహదపడతాయని అమృతలూరు ప్రాజెక్ట్ ఐసిడిఎస్ అధికారని ఏ లక్ష్మీదేవి అన్నారు. మండూరు అంగన్వాడీ కేంద్రంలో ఆదివారం జరిగిన ఈసీసీఈ డే కార్యక్రమానికి సిడిపిఓ లక్ష్మీదేవి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రతి అంగన్వాడీ కేంద్రంలోను తల్లులను సమావేశపరచి వారి పిల్లల యొక్క విద్య పౌష్టికాహార ప్రదర్శనలు పిల్లల ఎత్తులు బరువులు చూపించడం జరుగుతుందన్నారు. పౌష్టికాహార లోపంతో ఉన్న పిల్లల వివరాలను వారి తల్లిదండ్రులకు వివరించటం జరుగుతుందన్నారు.పిల్లల యొక్క ఎదుగుదల వారి యొక్క పర్యవేక్షణ ప్రాముఖ్యత గురించి వివరించారు. అంగన్వాడీ కేంద్రాలలోని పిల్లలకు ఆటపాటలతో కూడిన విద్యను అందిస్తున్నామన్నారు.పిల్లల ఎత్తులు బరువులు తీసి గుర్తించి ఏ వయసులో ఎంత బరువు ఉండాలి తల్లిదండ్రులకు వివరిస్తున్నామన్నారు. కార్యక్ర మంలో పిల్లలచే చేసిన అభ్యుదయ గేయాలు క్రీడలు తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.కార్యక్రమంలో సూపర్వైజర్ విజయలక్ష్మి ,నాంచారమ్మ, తల్లులు, అంగన్వాడీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విశేష స్పందన





పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ సెంట్రల్ చీరాల అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ సంయుక్తంగా ఆదివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది కార్యక్ర మంలో చీరాల అపోలో స్పెక్ట్రా హాస్పటల్ వారి MD డాక్టర్ డి. రవి కిరణ్ మరియు డి. నిరుపమ గారి సారధ్యంలో, ఆరుగురు స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం రోగులను పరీక్షించి మందులను అందజేశారు అనంతరం. చీరాల. అపోలో స్పెక్ట్రా హాస్పిటల్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ. వైద్యం కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఆధునిక పరికరాలతో, వసతులతో కూడిన వైద్యం ఆరోగ్యశ్రీ తోపాటు ఆరోగ్యశ్రీ లేనివా రికి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అంది స్తామని అన్నారు. రోటరీ అధ్యక్షుడు తోకలు కృష్ణమోహన్ తోపాటు రోటరి సభ్యులు వైద్య శిబిరానికి సహాయక సహకారాలు అందించిన కొల్లా సాతకేత్ ఫౌండేషన్. వ్యవస్థాపకులు (ప్రవాస భారతీయులు) కొల్లా శ్రీనివాసరావు లక్ష్మీ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు, కోశాధికారి పంబి సదానంద రెడ్డి ,అసిస్టెంట్ గవర్నర్ నాగబైరు శ్రీనివాసరావు, సభ్యులు నాగుబడి సుబ్బారావు, భవనం రాజగోపాల్ రెడ్డి , పాబోలు ఉదయభాస్కర్, తేళ్ల రమేష్ చంద్ర, పోలిశెట్టి చంద్రశేఖర రావు, హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి





ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు సర్కిల్ పరిధిలోని ప్రజలు సోషల్ మీడియాలో ఏదైనా కులం, మతం, రాజకీయ పార్టీ లేదా వర్గాన్ని అవమానపరిచేలా లేదా కించపరిచేలా వ్యాఖ్యలు, సందేశాలు, ఫోటోలు లేదా వీడియోలను ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేసినా, షేర్ చేసినా లేదా వాటికి సహకరించినా వారిపై తప్పనిసరిగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి.ఐ హెచ్చరించారు. అభ్యంతరకర పోస్టులు ఉన్న సోషల్ మీడియా గ్రూప్‌ల అడ్మిన్లపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సోషల్ మీడియా గ్రూప్ అడ్మిన్లు తమ గ్రూపులను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎవరైనా అభ్యంతరకర పోస్టులు పెట్టినట్లయితే వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఫ్లెక్సీలు / బ్యానర్లు / హెూ ర్డింగ్‌ల కు సంబంధించి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేటప్పుడు వివాదా స్పదమైన, అవమా నకరమైన లేదా చట్ట విరు ద్ధమైన అం శాలు లేకుండా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సంబంధిత పంచాయతీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు. ఫ్లెక్సీలు ఏర్పాటు చేసే ముందు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. అనుమతులు లేకుండా లేదా నిబ ంధనల కు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నట్లయితే వాటిని తొలగించడంతో పాటు చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.




## రామాపురం బీచ్‌లో శక్తి టీం అవగాహన

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఐపీఎస్ అధికారి బి. ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు చీరాల సబ్‌డివిజన్ డీఎస్పీ మెయిన్ ఆధ్వర్యంలో చీరాల శక్తి టీం రామాపురం బీచ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ కార్యక్రమంలో లేడీ కానిస్టేబుల్స్ సిహెచ్ సునీత, బి. ధనలక్ష్మి పాల్గొని బీచ్‌కు వచ్చిన సందర్శకులకు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని, అత్యవసర పరిస్థితుల్లో యాప్‌ను ఎలా ఉపయోగించాలో వివరించారు. అలాగే డిసెంబర్ 31 రాత్రి, జనవరి 1న న్యూ ఇయర్ పేరుతో అనామక నెంబర్ల నుంచి వచ్చే సందేశాలు, ఏపీకే లింకులను క్లిక్ చేయవద్దని హెచ్చరించారు. అలా చేస్తే సైబర్ నేరాలకు గురై బ్యాంక్ ఖాతాల్లోని డబ్బులు కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.





## చీరాల బీచ్‌లో...

వేటపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు, చీరాల డి.ఎస్.పి మోయిన్ సూచనలతో ఆదివారం చీరాల శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చీరాల సబ్ డివిజన్ పరిధిలోని సెవెన్త్ సెన్స్ బీచ్, రివైర బీచ్ ప్రాంతాల్లో శక్తి టీం కానిస్టేబుల్ కే.సుబ్బారావు యాత్రికులకు సముద్ర స్నానం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మద్యం సేవించి సముద్రంలోకి వెళ్లవద్దని, లోతైన ప్రాంతాలకు దూరంగా ఉండాలని సూచించారు. వేసవిలో సముద్ర ప్రవాహాలు ప్రమాదకరంగా ఉంటాయని హెచ్చరించారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంతో సందర్శకుల్లో భద్రతపై చైతన్యం పెరిగిందని అధికారులు తెలిపారు.



## ఆధునిక వ్యవసాయం వైపు రైతులు అడుగులు

కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు మండల వ్యాప్తంగా రైతులు ఆధునిక వ్యవసాయం వైపు అడుగులు వేస్తున్నారు. అన్ని రంగాలలో లాగానే వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నారు. వరి, శనగ మొక్కజొన్న తదితర పంటలలో ఎరువులు ,పురుగుమందుల పిచికారికి డ్రోన్లను ఉపయోగిస్తున్నారు. డ్రోన్ల వల్ల తక్కువ సమయం తక్కువ ఖర్చుతో ఎక్కువ విస్తీర్ణంలో ఎరువులను పురుగుమందులను పిచికారీ చేయవచ్చని పొలం అంతట ఒకే రీతిలో ముందు పిచికారి అవుతుందని 15 నిమిషాలలో ఎకరం విస్తీర్ణంలో మందులను పిచికారీ చేయవచ్చని కూలీల అవసరం తగ్గుతుందని రైతులు అంటున్నారు. అందుకే పంట పొలాలలో డ్రోన్ ద్వారా ఎరువుల పిచికారికి మొగ్గు చూపుతున్నామని అంటున్నారు.



## 11 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలో చేరిక

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దాసరి పల్లి గ్రామానికి చెందిన 11 కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి టిడిపిలో చేరారు. ఆదివారం కనిగిరిలోని అమరావతి గ్రౌండ్ నందు మాజీ ఎంపీటీసీ కాటేపల్లి చిన్న ఆవులయ్య ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి కండువా కప్పి పార్టీలోకి సాధనంగా ఆహ్వానించారు.

# అధికారులు అత్యుత్సాహం








- కస్తూరిబా పాఠశాలలో కొనసాగుతున్న విచారణ
- సమాచారం చెప్పకుండా మీడియాపై ఆంక్షలు

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోనికలు జువ్వాలపాడు గ్రామంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వివాదాలకు నిలయంగా మారింది. పాఠశాలలోజరుగుతున్న అవకతవకలపై విచారణకు వచ్చిన అధికారులు, వాస్తవాలను వెలికి తీయాల్సిందిపోయి బాధ్యులనువెనకేసుకొస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మీడియాపై ఆంక్షలు.. అధికారుల అత్యుత్సాహం విచారణ వివరాలు తెలుసుకునేందుకు వచ్చిన విలేకరులను చూసి ప్రాజెక్ట్ ఆఫీసర్ అనిల్ కుమార్ వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. పర్మిషన్ లేకుండాలోపలికి ఎలా వస్తారు? రాకూడదు" అంటూ మీడియా ప్రతినిధులపై ఆగ్రహం వ్యక్తం చేయడం చర్చనీయాంశమైంది. పారదర్శకంగా విచారణ జరపాల్సిన అధికారులు, సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని చూడటం వెనుకఅంతర్యమే మిటనిస్థానికులు ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులపై బెదిరింపులు మభ్యపెట్టే ప్రయత్నం విచారణ పేరుతో విద్యార్థులను గదిలోకి తీసుకెళ్లిన మందలిస్తున్నారు. అధికారులు, వారి సమస్యలను వినాల్సింది పోయి "బయటవ్యక్తులకు ఎందుకు చెబుతున్నారు?"అంటూ మందలించినట్లు తెలుస్తోంది. సమస్యల గురించి నోరు విప్పితే పాఠశాల నుండి పంపిస్తామనే హెచ్చరికలతో విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారు. విచారణాధికారులు మొదటి నుంచీ ప్రిన్సిపాల్‌కు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, ఇది కేవలం 'తూతూమంత్రం' విచారణ మాత్రమేనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వెలుగులోకి వచ్చిన విస్తుపోయే నిజాలుగత కొద్ది రోజులుగా ఈ పాఠశాలలో జరుగుతున్న అక్రమాలపై అనేక కథనాలు వెలువడ్డాయి. విద్యార్థులతో చపాతీలు చేయించడం, గదులు ఊడ్పించడం వంటిపనులు చేయిస్తున్నారు. చిక్కీలలో పురుగులు రావడం, ఆహారం లో నాణ్యత లోపం,విద్యార్థులకు పౌష్టికాహారం అందకపోవడం నిత్యకృత్యమైంది. రోజుకు 50 లీటర్ల పాలు కొనుగోలు చేయాల్సి ఉండగా, కేవలం 10 లీటర్లు మాత్రమే తెచ్చి రికార్డుల్లో మాత్రం తప్పుడు లెక్కలు చూపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అన్యాయం జరిగితే అధికారులకు చెప్పుకుందాం అనుకుంటే, వారే మమ్మల్ని బెదిరిస్తున్నారు. మాకు దిక్కెవరు?"అని విద్యార్థులు కన్నీరుము ఓన్నీరవున్నారు. ఉన్నతాధికారులు స్పందించి, పక్షపాతవైఖరి ప్రదర్శిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని, నిష్పక్షపాతంగా విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.



## పల్లపోలు సాంబయ్యకు ఘన నివాళి

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెంలో ప్రముఖ రైతు నాయకుడు, మాజీ సర్పంచి పల్లపోలు సాంబయ్య 33వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేటపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య అతిథిగా విశ్రాంతి శాస్త్రవేత్త అందే మురళీవరప్రసాద్ పాల్గొన్నారు. కోట వెంకటేశ్వరరెడ్డి సాంబయ్య జీవిత చరిత్రను వివరిస్తూ రైతులు, మత్స్యకారులు, చేనేత కార్మికులు, అటవీ భూముల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాలను గుర్తుచేశారు. ఈ కార్యక్రమాన్ని ఘంటసాల చైతన్య వేదిక జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లపోలు నాగ మనోహర్ లోహియా, రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేటపాలెం పరిసర ప్రాంతాల ప్రజలు కుటుంబ సమేతంగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.




## సీఐటీయు మహాసభల జయప్రదం చేయాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సీఐటీయు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం మండలంలో ప్రచార జాతాను నిర్వహించారు. మండలంలోని సంతనూతలపాడు మంగమూరు, పేర్నమిట్ట, కామేపల్లివారిపాలెం, చంద్రపాలెం, గంగవరం, తక్కెళ్లపాడు, చిలకపాడు, లక్ష్మీపురం, రుద్రవరం, గురవారెడ్డి పాలెం, చలప్పాలెం, మైనంపాడు, ఎండ్లూరు తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్భంగా పేర్నమిట్టలో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ప్రచార జాతాలో సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు బంకా సుబ్బారావు పాల్గొని ఉపన్యసించారు. ఈ జాతాలో సీఐటీయు మండల కన్వీనర్ షేక్ మస్తాన్ నాయకులు షేక్ నాగూర్ పొత్తూరి చిన్నశేషయ్య గుండవరపు వెంకట సుబ్బారావు, కోడూరి రామకృష్ణారెడ్డి, తుళ్లూరు సుబ్బారావు, దాసరి చినబాబు కైలా అనీష్, తిప్పాబత్తిన శ్రీను తదితరులు పాల్గొన్నారు.




## నూతన ఏపీఆర్ఎస్ఏ కమిటీ ఎన్నిక

బాపట్ల, మేజర్‌న్యూస్: నూతన ఏపీఆర్ఎస్ఏ కమిటీ ఎన్నికలు ఆదివారం కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ భవనం లో జరిగినవి. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా ఏపీ ఆర్ ఎస్ ఏ గుంటూరు జిల్లా అధ్యక్షులు పిఏ కిరణ్ ప్రధాన కార్యదర్శి ఎం వెంకట్రావు సహాయ ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి డి దివ్య దుర్గా దేవి వ్యవహరించారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు కో ఆపరేటివ్ ఎంప్లాయిస్ రాష్ట్ర అధ్యక్షులు టివి ఫణి పేర్రాజ్, ఏపీ వీఆర్వోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కోన ఆంజనేయ కుమార్, ఏపీ వీఆర్వో స్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జి అనుపమ, 4 క్లాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ప్రెసిడెంట్ ఎస్ మల్లేశ్వరరావు తదితరులు హాజరై ఎన్నికైన ఏపీ ఆర్ ఎస్ ఏ బాపట్ల జిల్లా నూతన కమిటీని అభినందించారు.

## నేడు పామూరు టిడిపి కార్యాలయం ప్రారంభం

### - హాజరుకానున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నెల్లూరు రహదారిలో నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయం నేడు ప్రారంభం కానుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కనిగిరి ఎమ్మెల్యే, ప్రకాశం జిల్లా టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరవుతున్నారని టిడిపి నేతలు తెలిపారు. మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## సిటు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయండి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: డిసెంబర్ 31 నుండి జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సి.ఐ.టి.యు జిల్లా అధ్యక్షులు ఎం.వసంతరావు కోరారు. మహాసభల విశిష్టత గురించి సిఐటియు ప్రచార జాత ఇంకొల్లులో ఆదివారం వచ్చింది. ఈ సందర్భంగా వసంతరావు మాట్లాడుతూ కార్మిక వర్గం ఎన్నడూ లేని విధంగా తీవ్రమైన సమస్యలు నేడు ఎదుర్కొంటున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా కార్పోరేట్లకు కొమ్ముకాచి కార్మిక ఉద్యమాలను అణిచివేస్తున్నాయన్నారు. కార్మికులు ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించడం లేదని, కార్మికుల పక్షాన నిలబడతాం అని చెప్పిన కూటమి ప్రభుత్వం మాటలకే పరిమితం అయిందన్నారు. లేబర్ కోడ్స్ మద్దతు పలికి అవలంబిస్తూ ఉద్యోగులను, కార్మికులను, రైతులను, వ్యవసాయ కూలీలను, ప్రజలందరినీ కూడా ఇబ్బందులు పాలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యలపై విశాఖపట్నం జరిగే మహాసభలలో చర్చించి తీసుకునే నిర్ణయాలు రాబోయే కాలంలో ఒక ఉపయోగపడతాయన్నారు. జనవరి 4వ తేదీన విశాఖపట్నంలో భారీ బహిరంగ సభ చేపట్టామన్నారు. ఈ సభకు దేశ, విదేశాల నుండి ప్రతినిధులు హాజరవుతున్నారని ఇంకొల్లు మండలం నుండి రైతులు, స్కీం వర్కర్లు, వ్యవసాయ కూలీలు, కౌలు రైతులందరూ మహాసభల్లో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. జాతాలో సిఐటియు జిల్లా కార్యదర్శి సిహెచ్ మజుందర్, రేఖ, సిఐటియు ఇంకొల్లు మండల కార్యదర్శి నాగండ్ల వెంకటరావు, రైతు సంఘం నాయకులు మాదాల అంజయ్య, కౌలు రైతు నాయకులు టి యేసయ్య, కే గంగయ్య, రంగారావు, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఓణీల వేడుకకు హాజరైన తాండ్ర

బాపట్ల మేజర్‌న్యూస్: వైభవోపేతంగా జరిగిన ముప్పిరి వారి నూతనవస్త్ర బహుకరణ వేడుకలలో రాష్ట్ర మాజీ సైనికుల అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల పట్టణం లోని కాపు కల్యాణ మండపంలో ఆదివారం బాపట్ల పట్టణ ప్రముఖులు ముప్పిరి రాజశేఖర్ బాబు మనుమరాలు సమంత ఆనంద్ మనవడు సియాన్ ఆనంద్ ల నూతన వస్త్ర బహుకరణ వేడుకలలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించి శుభా కాంక్షలు తెలియ జేసిన ఎంపీటీసీ సభ్యులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల పట్టణ సీనియర్ నాయకులు సుంకర శేషగిరి రావు, జ్యోతి స్టూడియో అధినేత కె కృష్ణ మోహన్, బంధుమిత్రులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అఖిల భారత సిఐటియు మహాసభలకు కదలిరండి




బల్లికురవ, మేజర్‌న్యూస్: దేశానికి సర్వసంపదలు సృష్టించే కార్మిక వర్గం,స్వాతంత్ర్య అనంతరం ఎప్పుడూ లేనివిధంగా తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటుందని బాపట్ల జిల్లా సిఐటియు అధ్యక్షుడు ఎం.వసంతరావు అన్నారు.ఆదివారం సాయంత్రం బల్లికురవలో సిఐటియు కళాజాత ప్రదర్శన కొనసాగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలకు పెద్దపీట వేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా జనవరి 4న విశాఖలో జరిగే అఖిలభారత సిఐటియు మహాసభలకు కార్మిక లోకం కదలి రావాలని పిలుపునిచ్చారు. విశాఖలో జరిగే అఖిల భారత సిఐటియు మహాసభలు కార్పొరేట్ విధానాలకు ప్రత్యామ్నాయ విధానాలను రూపొందించబోతుందన్నారు.ఈ విధానాల కోసమే సమరశీల శంఖారావం పూరిస్తున్నామన్నారు. కార్మిక, కర్షక ఐక్యతతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను తిప్పికొట్టడమే కాకుండా పాలకుల మెడలు వంచే చేలా కార్మిక లోకం గళం వినిపించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ముజుందర్, ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు, జిల్లా నేతలు రేఖ ఎలిజిబెత్,వై సింగయ్య,బొంత వీరయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ కార్యకర్త యల్నాటి బలరాం: ఎమ్మెల్యే ఉగ్ర

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉమ్మనపల్లి గ్రామానికి చెందిన యల్నాటి బలరాం తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారంలో ఉన్నప్పుడు సోషల్ మీడియాలో చురుకుగా పాల్గొని ఉత్తమ కార్యకర్తగా అవార్డు పొందినారు అవార్డును కనిగిరి శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా టీడీపీ అధ్యక్షులు డా.ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అభినందించారు.

# కార్యకర్త సేవలకు గౌరవం

పీసీపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేస్తున్న కార్యకర్తల సేవలకు పార్టీ నాయకత్వం తగిన గుర్తింపు ఇస్తుందని కనిగిరి ఎమ్మెల్యే, టీడీపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం కనిగిరి అమరావతి ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి టిడిపి క్లస్టర్ 2 ఇన్‌చార్జి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ చౌదరికి ఉత్తమ కార్యకర్త ప్రశంసా పత్రం అందజేశారు. పార్టీ కార్యక్రమాల అమలులో చురుకైన పాత్ర, కార్యకర్తల సమన్వయంలో నిబద్ధత గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి చేస్తున్న నిరంతర కృషిని గుర్తించి ఈ గౌరవాన్ని ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ కష్టకాలంలోనూ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ అసలైన బలం అని పేర్కొన్నారు. నిస్వార్థంగా పనిచేసే కార్యకర్తలకు ఎప్పటికప్పుడు గుర్తింపు ఇవ్వడమే పార్టీ సంప్రదాయమన్నారు. తనకు లభించిన ఈ గౌరవం మరింత బాధ్యతను పెంచిందని పార్టీ ఆశయాల కోసం భవిష్యత్తులోనూ మరింత నిబద్ధతతో పనిచేస్తానని అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి తెలిపారు.





## వర్షాల కొరత .. స్ప్రింకర్లే ఆధారం

పర్చూరు, మేజర్‌న్యూస్: ఈ యాసంగి సీజన్‌లో వర్షాలు ముఖం చాటేయడంతో శనగ పంట తీవ్ర ఒత్తిడిలో పడింది. సహజ వర్షాలపై ఆధారపడే శనగ సాగుకు ఈసారి వర్షాభావం పెద్ద సవాలుగా మారింది. పంట ఎండిపోకుండా కాపాడుకునేందుకు రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో స్ప్రింకర్లను ఆశ్రయిస్తున్నారు. నీటి తడులను అందిస్తూ పంటను రక్షించేందుకు రైతులు రోజురోజుకూ అదనపు ఖర్చులు భరిస్తున్నారు. డీజిల్, ఇంజన్లు ట్రాక్టర్లతో నీటి పంపింగ్ వ్యయాలు పెరిగిపోవడంతో రైతులపై ఆర్థిక భారం మరింత పెరుగుతోంది. ఇదే సమయంలో మరోవైపు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం శనగ రైతులను తీవ్ర వేదనకు గురి చేస్తోంది. పెట్టుబడులు పెరిగినా, మార్కెట్‌లో సరైన ధర దక్కకపోవడంతో లాభాల ఆశ దూరమవుతోంది. "పంటను కాపాడుకోవడానికి ఖర్చు చేస్తుంటే, అమ్ముకునే సమయంలో నష్టాలే మిగులుతున్నాయి" అంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాభావం, పెరుగుతున్న సాగు ఖర్చులు, గిట్టుబాటు ధరల లేమి ఈ మూడింటి మధ్య నలిగిపోతున్న శనగ రైతులకు ప్రభుత్వ సహాయం అత్యవసరంగా మారింది. కనీస మద్దతు ధరను అమలు చేయడం, సాగునీటి వ్యయాలకు సబ్సిడీ ఇవ్వడం వంటి చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. లేకపోతే పంటను రక్షించేందుకు చేసిన అదనపు ఖర్చు రైతులను మరింత అప్పుల ఊబిలోకి లోకి నెట్టే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన చెందుతున్నారు .

## నేడు గొట్టిపాటి లక్ష్మీ పర్యటన



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి సోమవారం నియోజకవర్గంలో పర్యటించనున్నట్లు దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు పుల్లలచెరు చిన్నా తెలిపారు. మధ్యాహ్నం 12గం టలకు పెద్ద ఉయ్యాలవాడ గ్రామంలో టిడిపి నాయకులు నాదెండ్ల వెంకటేశ్వర్లు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొంటారు. 2గంటలకు దర్శి పట్టణం, ఎలిపి రోడ్డులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద ఉత్తమ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అభినందన పత్రాలు అందజేస్తారు. సాయంత్రం 4గంటలకు 19వ వార్డ్ పుచ్చలమెట్ట, ఆర్.టీ.సి డిపో దగ్గర సైడ్ డ్రైన్స్‌కి శంఖు స్థాపన చేస్తారు. 4.30 గంటలకు 4వ వార్డ్‌లో సైడ్ డ్రైన్స్‌కి శంఖు స్థాపన చేస్తారు. 5గం.లకు హ్యాపీ హోమ్స్ నందు హైమాస్ - లైట్ ప్రారంభోత్సవం చేస్తారు. కావున దర్శి నియోజకవర్గంలోని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి సీనియర్ నాయకులు, క్లస్టర్లు, యూనిట్,బూత్ ఇంచార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని టిడిపి పట్టణ అధ్యక్షులు చిన్నా కోరారు.

## సనాతన సంప్రదాయం, సంస్కృతి పరిరక్షణకు పిలుపు

పీసీపల్లి, మేజర్‌న్యూస్: పీసీపల్లి మండల కేంద్రంలోని పోలేరమ్మ గుడి సమీపంలో ఆదివారం నిర్వహించిన హిందూ సమ్మేళనం ఘన విజయంగా ముగిసింది. గౌరవ అధ్యక్షులుగా గోపవరపు చెన్నారెడ్డి వ్యవహరించగా మహిళా కన్వీనర్ మారెళ్ళ పుష్పవతి హాజరయ్యారు. ప్రాంత శారీరక ప్రముఖ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి భారతీయుడు సామాజిక సమరసతను పాటిస్తూ స్వదేశీ వస్తువుల వినియోగానికి ప్రాధాన్యత ఇవ్వాలని పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని కుటుంబ బోధన మరియు పౌర విధులు నిబద్ధ తతో ఆచరించాలి పిలుపునిచ్చారు. మాతృభాషలో విద్య ప్రాముఖ్యతను వివరించి మాతృ భాషలో విద్య వల్ల పిల్లల మానసిక వికాసం మెరుగవుతుందన్నారు. ఇతర భాషల్లోనూ వారు మంచి పట్టు సాధిస్తారు అని పేర్కొన్నారు. సింధూరం, పసుపు, ముగ్గు వంటి సంప్రదాయాలు మూఢనమ్మకాలు కాకుండా శాస్త్రీయత తోనిదని వివరించారు. హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా ఉండాలని దీని ద్వారా భారత్ బలమైన దేశంగా ఎదిగి ప్రపంచానికి గురువుగా మారగలదని చంద్రశేఖర్ తెలిపారు.



## వెంకట నాగరత్నం దినకర్మలో ఎమ్మెల్యే బిఎన్



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో ఆదివారం జరిగిన సంస్మరణ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావులపల్లి వెంకట సురేష్ బాబు తల్లి వెంకట నాగరత్నం కు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరత్నం చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగరత్నం కుమారులు సురేష్ బాబు, శ్రీనివాసరావు, అల్లుడు, కుమార్తె లైన మన పాటి వెంకట్రావు, సుజాతలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూక సాని బాలాజీ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మాజీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్. మాధవి లత, నియోజవర్గ టిడిపి టీఎన్టీయూసీ అధ్యక్షులు మందాడి వెంక టేశ్వర్లు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు పావు లూరి నారాయణస్వామి చౌదరి, చీమకుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టిపా టి రాఘవరావు, మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీ ని వాస రావు, మాజీ ఎంపీటీసీ. నల్లూరి భాస్కర రావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపి కృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిపిఎం నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, కాలం సుబ్బారావు, కోతి కోటేశ్వర రావు, ఎస్ కొండలరావు, చేజర్లయ్య పాల్గొన్నారు.

## ఎస్సి ఎస్టి అట్రాసిటీ పై అవగాహన



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రస్తుత సమాజంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రముఖ న్యాయవాది గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ సూచించారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవన్ లో ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ సదస్సులు ముగింపు సందర్భంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అవగాహన కార్యక్రమాన్ని సంఘం అధ్యక్షులు దర్శి భాస్కర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో ఎస్సీ ఎస్టీ కేసులు అవగాహన లోపం వల్ల స్థానిక నాయకుల ప్రోత్సాలంతో నీరుగారి పోతున్నాయని ప్రతి ఒక్కరూ కేసు పెట్టే ముందు ఆలోచించుకొని కేసులు పెట్టాలని తప్పుడు కేసులు పెట్టడం వల్ల చట్టంపై దుష్ప్రచారం ప్రజల్లోకి వెళుతుందని గ్రామాలలో పట్టణాల లో చదువుకున్న ప్రతి ఒక్కరూ ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించి న్యాయాన్ని పొందే విధంగా చైతన్యం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది దారం సాంబశివరావు ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాలేటిపల్లె రహదారి నరకమార్గం

పీసీపల్లి, మేజర్‌న్యూస్: పాలేటి పల్లెకి వెళ్లే ప్రధాన రహదారి గుంతల సముద్రంగా మారింది. చిన్న వర్షం కురిసినా రోడ్డు మునుగుతూ ప్రయాణికుల భయానికి కారణమవుతుంది. ద్విచక్ర వాహనదారులు తరచుగా కిందపడి గాయపడుతున్నారు. రాత్రి వేళల్లో రోడ్డు మరింత ప్రమాదకరం. అత్యవసర అంబులెన్స్ రాక కారణంగా వైద్య సేవలు ఆలస్యం అవుతున్నాయి. గ్రామ వృద్ధులు, గర్భిణులు సక్రమ వైద్యం అందక ఇబ్బంది పడుతున్నారు. పాఠశాల, కళాశాల విద్యార్థులు బురద రోడ్ల కారణంగా సమయానికి చేరుకోలేక తల్లిదండ్రులను ఆందోళనలో ముంచుతున్నారు. ప్రతి చిన్న వర్షం రహదారిని చెరువుగా మార్చేస్తుంది. వాహనాలు మునిగి, ప్రయాణికులు గుమ్మంగా వెళ్లాల్సి వస్తోంది. అధికారులు పట్టీ పట్టనట్లుగా ఉండటంతో పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారికి తక్షణ పరిష్కారం తీసుకోవాలని వాహన ప్రమాదాలు నివారించాల్సిందని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## ఎమ్మెల్యే ఏలూరిని కలిసిన సిఐ శ్రీనివాసరావు

మార్టూరు, మేజర్‌న్యూస్: మార్టూరు నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరి oచిన యార్లగడ్డ శ్రీనివాసరావు క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావుని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

## చిన్న వయసు నుంచే పిల్లలకు దైవభక్తి చాలా అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరు తమ పిల్లలకు చిన్న వయసు నుంచే దైవ జ్ఞానం పట్ల అవగాహన కల్పించాలని ఆంధ్ర ఇవాంజిలికల్ లూథరన్ పాస్టర్ రెవరెండ్ పుట్టా అబ్రహం సూచించారు. ఆదివారం స్థానిక టౌన్ చర్చి ఏ ఈ ఎల్ సి లో సండే స్కూల్ విద్యార్థులకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా పాస్టర్ అబ్రహం మాట్లాడుతూ చిన్న వయసు నుంచి పిల్లలకు పాటలు కంఠత వాక్యాలు పట్ల అవగాహన కల్పించి పాఠశాల పుస్తకాలతో పాటు బైబిల్ కూడా చదవటం నేర్పించడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని తెలిపారు. ప్రస్తుత ప్రపంచంలో మానవులు వాడుతున్న అనేక పరికరాలను బైబిల్ జ్ఞానం ద్వారా తయారు చేయబడినవేనని తెలిపారు మున్సిపల్ వైస్ చైర్మన్ డెలికేట్ గుజ్జర్లమూడి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ఏ ఈ ఎల్ సి లో చిన్న వయసు నుంచి పిల్లలకు సండే స్కూల్ పట్ల మక్కువ పెంచి వారికి దైవ జ్ఞానం అందించుతున్నారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో టౌన్ చర్చి ట్రెజరర్ అజయ్, యూత్ సభ్యులు సంఘస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరులాక్ సెంటర్ ఎంప్లాయిస్ రిక్రియేషన్ హోమ్ నందు మండలతెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు,మైనేని మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ వైద్యశిబిరం లో సాత్విన్యూరో సైకియాట్రిక్ చందు సునీల్ కుమార్, మరియు మానసిక వైద్య నిపుణులు అయినంపూడి శరత్ బాబు,మరియు సరాల వైద్యనిపుణులు యనమల సాయి సుధీర్,ఆయుర్వేదిక్ ఫిజిషియన్ డాక్టర్ చందు సునీల్ కుమార్,పాల్గొన్నారు ఈ సందర్భంగా మైనేని మురళీకృష్ణ మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యానికి ఉచిత మెగా వైద్య శిబిరాలు దోహద పడతాయని అన్నారు,ఇలాంటి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు ఈ శిబిరం నందుమధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు దాదాపు గా 300 మందికి పైగా రోగులు సేవలందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,పెదపూడి నాగరాజు,గాదె చంటి,యద్ద శ్రీనివాస్ జనసేన నాయకులు ఈమని పవన్ కుమార్,ఈమని మణికంఠ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## వెంకట నాగరత్నం దినకర్మలో ఎమ్మెల్యే విజయ్ కుమార్

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో ఆదివారం జరిగిన సంస్కరణ కార్యక్రమంలో మండల టిడిపి ప్రధాన కార్యదర్శి రావుల పల్లి వెంకట సురేష్ బాబు తల్లి వెంకట నాగరత్నం కు సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్‌కుమార్ ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగరత్నం చిత్రపటానికి ఎమ్మెల్యే విజయ్ కుమార్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాగరత్నం కుమారులు సురేష్ బాబు, శ్రీనివాసరావు, అల్లుడు, కుమార్తె లైన మన పాటి వెంకట్రావు, సుజాతలకు ఎమ్మెల్యే విజయ్ కుమార్ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టూరిజం బోర్డు చైర్మన్ నూక సాని బాలాజీ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి అడకా స్వాములు, మండల టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు, మాజీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి మార్పుడి జనార్ధన్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఎన్.మాధవిలత, నియోజవర్గ టిడిపి టీఎన్టీయూసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు, మండల టిఎన్టియుసి అధ్యక్షులు పావులూరి నారాయణస్వామి చౌదరి, చీమకుర్తి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, మాజీ సర్పంచ్ రంప తోటి అంకారావు, మాజీ జెడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ. నల్లూరి భాస్కరరావు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు కే.గోపికృష్ణ, సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, సిపిఎం నాయకులు ఎన్. వెంకటేశ్వర్లు, బంకా సుబ్బారావు, కాలం సుబ్బారావు, కోతి కోటేశ్వరరావు, ఎస్ కొండలరావు, చేజర్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎకో పార్కులో శ్రమదానం చేస్తున్న టిడిపి నాయకులు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని హాజీపురం రెవిన్యూ పరిధిలోని కొండ దగ్గర సోషల్‌పార్క్‌ను నూతన సంవత్సర సెలబ్రేషన్స్ కోసం శర వేగంగా జరుగుతున్న పనులను హనుమంతుని పాడు మండల అధ్యక్షుడు సాని కొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని దగ్గరుండి పని చేపిస్తూ మరియు పని చేస్తూ మండల నాయకులు స్వచ్ఛందంగా పార్కు వద్దకు వచ్చి తమ వంతు శ్రమదానం చేయడం జరుగుతుంది. గత వారం రోజుల నుండి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రడ్డి పనులను పరిశీలిస్తున్నారు. మండలంలోని టిడిపి నాయకులు అందరూ పోటీపడి పని చేయడం రాబోయే రెండు మూడు రోజుల్లో ఎక్కువమంది నాయకులు, కార్యకర్తలు పాల్గొని పార్కును శుభ్రం చేయవలసిందిగా ఎస్‌టిఆర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు చీకట వెంకటసుబ్బయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, దేవిరెడ్డి రాజా రామిరెడ్డి, తిమ్మారెడ్డిపల్లి సర్పంచ్ కూడలి అరుణా దశరథ, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్వామివారి వైకుంఠ ద్వారం దర్శించుకోవాలి



ఉలవపాడు,మేజర్‌న్యూస్: ఉలవపాడులో వేంచేసియున్న శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో ఈ నెల 30వ తేదీ ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా శ్రీ స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం ఉదయం 5 గంటల నుండి ఉండునని వ్యవస్థాపక ధర్మకర్త కె.సుదీష్ చంద్రారెడ్డి, ఆలయ కార్య నిర్వహణాధికారి వి.రంగరాజు ఆదివారం తెలిపారు. మండల పరిధిలోని భక్తులు విచ్చేసి శ్రీ స్వామి వారి వైకుంఠ ద్వారం దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలన్నారు.

# గంజాయి, మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : గంజాయి సహా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఎస్పీ వి. హర్షవర్ధన్ రాజు పర్యవేక్షణలో ఒంగోలు రైల్వే స్టేషన్‌తో పాటు పలు ఎక్స్‌ప్రెస్ రైళ్లలో విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, ఎస్సైలు, స్పెషల్ పార్టీ, ఈగిల్ టీం, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొని, మాదకద్రవ్యాలను గుర్తించే జాగిలం రాక్సీతో పలు ఎక్స్‌ప్రెస్ రైళ్ల బోగీలు, రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలు, పార్సెల్ కార్యాలయాలు తదితర ప్రదేశాలను సమగ్రంగా పరిశీలించారు. అదే విధంగా, అనుమానాస్పదంగా కనిపించిన పార్సిళ్లు, ప్రయాణికుల బ్యాగులు, ఇతర వస్తువులను ఒక్కొక్కటిగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అలప్పుజా ఎక్స్‌ప్రెస్‌లో ఒంగోలు నుంచి సింగరాయకొండ వరకు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో సుమారు 11.5 కిలోల గంజాయి, 37 చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆషి(25) సత్యనాథపురం, నాగ పట్నం జిల్లా, తమిళనాడు, రంజిత్ బుడెక్(24) ఒడిశా. బసుదేవ్ బోడక్ (26) ఒడిశా, లోకేంద్ర బ్యూరే (30) ఒడిశాలకు చెందిన నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. తదుపరి దర్యాప్తు నిమిత్తం జి.ఆర్.పి పోలీసులకు అప్పగించారు. గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలను రవాణా చేసే, విక్రయించే, వినియోగించే వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు. గంజాయి మరియు మాదకద్రవ్యాల సమాచారం ఉంటే వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972, డయల్ 112, లేదా పోలీస్ వాట్సాప్ నంబర్ 9121102266 కు తెలియ జేయవచ్చు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని పోలీసులు తెలియజేశారు. ఈ తనిఖీలో మహిళా పోలీస్ స్టేషన్ సిఐ సుధాకర్, ఎస్సైలు శివరామయ్య, సుదర్శన్, మధుసూధనరావు, ఈగల్ టీం సిబ్బంది, డాగ్ హ్యాండ్లర్ సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమాదస్పద స్థితిలో అసిస్టెంట్ లైన్‌మెన్ మృతి

**24న మిస్సింగ్-ఆదివారం శవమై కనిపించిన శివ నాయక్**





పుల్లలచెరువు, మేజర్ న్యూస్: యర్రగొండపాలెం మండలంలోని మాచర్ల మార్కాపురం జాతీయ రహదారి పక్కన ఉన్న శేషాద్రి మిల్క్ డైరీ వద్ద ఆదివారం ఉదయం విషాద ఘటన వెలుగుచూసింది.ప్రమాదవశాత్తు కాలువలో పడిపోయిన యువకుడు మృతదేహం. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మార్కాపురం మండలం అక్కచేరువు తండాకు చెందిన మేఘావత్ శివ నాయక్ (30) పుల్లలచెరువు మండల కేంద్రంలోని విద్యుత్ శాఖలో అసిస్టెంట్ లైన్మన్‌గా పనిచేస్తున్నాడు. విధులకు హాజరవడానికి ఈ నెల 24వ తేదీ ఉదయం మార్కాపురం నుంచి ద్విచక్రవాహనంపై బయలుదేరాడు.అయితే మార్గమధ్యంలో అతడి బైక్ అదుపుతప్పి,పైపులైన్ వేసేందుకు తీసిన కాలువలో పడిపోయినట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఆ రోజు నుంచి కనిపించకుండా పోయిన శివ నాయక్. అటుగా వెళ్తున్న పశువుల కాపరి అక్కడ కుళ్లిపోయి పడివున్న శవాన్ని చూసి పోలీసులకు సమాచారం ఇచ్చాడు.ఎర్రగొండపాలెం ఎస్సై పి.చౌడయ్య సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు.మృతుడు శివ నాయక్‌గా గుర్తించారు. మృతుడు తమ్ముడు మంత్రు నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్సై చెప్పారు.శివ నాయక్ మిస్సింగ్‌పై మార్కాపురం పోలీస్ స్టేషన్‌లో ఇప్పటికే 24న కేసు నమోదు చేసినట్లు తెలిపారు.మృతుడు శివ నాయక్‌కు భార్య, ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.



## నూతన సంవత్సర డైలీ, క్యాలెండర్ ఆవిష్కరణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: పద్మశాలిఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (పెవా)-ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఉద్యోగుల నూతన సంవత్సర డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం స్థానిక అంజయ్య రోడ్డులోని పద్మశాలి ఆరామ క్షేత్రంలో జరిగింది. ఈ సమావేశానికి అధ్యక్షులు వహించిన జిల్లా అధ్యక్షులు దొంతు సోమయ్య మాట్లాడుతూ పద్మశాలి ఉద్యోగుల సంఘం రాష్ట్రంలోనూ జిల్లాల్లోనూ పేద విద్యార్థులకు వైద్య విషయాలలో ఆర్థిక తోడ్పాటును అందిస్తుందన్నారు. ముఖ్యఅతిథి ఒంగోలు నగరభక్త మార్కండేయ పద్మశాలీయ సంఘం అధ్యక్షులు, స్వాతి పైపులు అధినేత కవర్తపు బాలకృష్ణారావు మాట్లాడుతూ ఉద్యోగుల సమైక్య భావంతో సంఘం బలపడుతుందన్నారు. సమావేశంలో నగర పద్మశాలి ప్రముఖులు గుర్రం నాగేశ్వరావు, ఒంగోలు పద్మశాలి ఆరామ క్షేత్రం అధ్యక్షులు గుద్దంటి లక్ష్మీనారాయణ, రిటైర్డ్ తాసిల్దార్ ఆంజనేయులు, ఎల్ఐసి ఆఫీసర్ దోమల మురళీధర్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ గుద్దంటి రాధాకృష్ణ, నలంద విద్యానికేతన్ ఫౌండర్ ఒంగోలు నక్కా ప్రసాద్, జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మాచర్ల సుబ్రహ్మణ్యం రిటైర్డ్ పోలీసు సిఐ గోలి వెంకయ్య, పద్మశాలి ప్రముఖులు కొండ శ్రీనివాస్‌రావు, మార్కండేయ యువజన సంఘం అధ్యక్షులు పుత్తూరు ఆంజనేయులు, ప్రకాశం జిల్లా ఉపాధ్యక్షులు గోలి చిన్న యోగయ్యరిటైర్డ్ బిఎస్ఎన్ఎల్ జేఈ వరకాల వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శులు పోకూరి కాశీ, నందన్ కోటేశ్వరావు, వివిధ కమిటీల పెద్దలు ఉద్యోగులు పాల్గొన్నారు. తొలుత పిఈడబ్లూఏ జిల్లా కార్యదర్శి బండి రామకృష్ణ అతిథులను వేదికపై ఆహ్వానించుగా, కోశాధికారి వరకాల వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

## అపార్ట్ మెంట్ వాచ్మెన్‌లకు భద్రత కల్పించాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా అపార్ట్మెంట్ల సంఖ్య పెరుగుతుందని, అందులో వందలాది మంది వాచ్మెన్‌గా జాయిన్ అవుతూ జీవనం కొనసాగిస్తున్నారని వారికి భద్రత ప్రభుత్వం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్.మోహన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నాడు ఒంగోలులోని మాదాల నారాయణస్వామి భవనంలో ప్రకాశం జిల్లా అపార్ట్మెంట్ వాచ్మెన్ ల సంక్షేమ సంఘం అను నూతన సంఘాన్ని ఏర్పరిచి, అనంతరం 13 మంది తో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ఆర్ మోహన్ మాట్లాడారు. అనంతరం నూతన కార్యవర్గం ఎన్నుకున్నారు. ప్రకాశం జిల్లా అపార్ట్మెంట్ వాచ్మెన్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా టి. రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా జీవీ నరసింహారావులతోపాటు 13 మందితో నూతన కమిటీ ఎన్నుకుంది. ముగింపు ఉపన్యాసంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సిఎస్ సాగర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై కార్మికులు ఐక్యమత్యంతో ముందు సాగాలన్నారు. భవనిర్మాణ కార్మికులకు చెల్లించాల్సిన నిధులను ఇతర రంగాలకు మళ్లించి కార్మికులను మోసం చేస్తున్నారన్నారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 44 లేబర్ కోడ్‌లను రద్దు చేయటం వలన కార్మికుల జీవన విధానం దెబ్బతినిందని, కార్మికులు సంఘటితంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు.

## 31న పింఛన్ పంపిణీ

సూర్యప్రతినిధి, బాపట్ల:

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న యన్‌టిఆర్ భరోసా పింఛన్లు ఈనెల 31న పంపిణీ చేయడం జరుగు తున్నదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు 2026 జనవరి 1 వ తేదీ (నూతన సంవత్సరం కారణంగా) 2026 జనవరి 1న పంపిణి చేయవలసిన పింఛన్లు ఈ నెల 31న బుధవారం ఉదయం 7 గంటల నుండి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. బాపట్ల జిల్లా లో జనవరి, 2026 నెలలో 2,25,485 మందికి వివిధ రకాల పొందుతున్న పింఛన్ దారులకు రూ.96.57కోట్ల పంపిణీ చేయడం జరుగు తుందన్నారు. ఈ నెల 30న సచివాలయ సిబ్బంది బ్యాంకుల నుండి నగదు డ్రా చేసుకోవాలని ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ నెల 31 నే వంద శాతం పెంచన్లు పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అనివార్య కారణం ల చేత 31న తీసుకోని వారికి 2 వ తేదీ న పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

